జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి ఆదివారం 27 సెప్టెంబర్ 2026 సంపుటి : 17 సంచిక : 64 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com



# 11 రెస్టారెంట్లపై కొరడా

- పాడైన పదార్థాలు.. ఎలుకలు.. బొద్దింకలు
- నగర రెస్టారెంట్లలో కనిపించని ఆహార భద్రత నిబంధనలు
- కూరగాయల్లో ఫంగస్.. జిడ్డుపట్టిన వంటపాత్రలు
- అనుమానాస్పదంగా 21 ఆహార నమూనాలు
- టీజీ సేఫ్ తనిఖీల్లో లోపాలు బట్టబయలు
- 20 చోట్ల తనిఖీలు.. 11 రెస్టారెంట్ల లైసెన్సులు సస్పెండ్
- 6 సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్, 3 సంస్థలకు షోకాజ్ నోటీసులు

**హైదరాబాద్:**

నగరంలోని ప్రఖ్యాతిగాంచిన రెస్టారెంట్లలో ఆహార భద్రత నిబంధనలు పాటించడం లేదని టీజీ సేఫ్ తనిఖీల్లో తేల్చారు. శనివారం గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్‌సిటీ, ప్రాంతాల్లో ప్రత్యేకించి తనిఖీలు చేపట్టారు. మొత్తం 10 బృందాలుగా ఏర్పడి 20 రెస్టారెంట్లను పరిశీలించగా.. కొన్ని చోట్ల బొద్దింకలు, ఎలుకలు, పాడైన, కాలం చెల్లిన ఆహార పదార్థాలు గుర్తించారు. దీంతో 11 రెస్టారెంట్ల లైసెన్స్ రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.

**పరిశుభ్రత గగనమే..**

రెస్టారెంట్ల వంటగదుల్లో పరిశుభ్రత గగనంగా మారింది. ఫుడ్ హ్యాండ్లర్లు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంలేదు. కూరగాయల్లో ఫంగస్ కనిపించింది. ఆహారాన్ని సక్రమంగా నిల్వ చేయకపోవడం, రిఫ్రిజిరేటర్లలో వెజ్, నాన్‌వెజ్ పదార్థాలను కలిపి ఉంచడం వంటి ఉల్లంఘనలు గుర్తించారు. డ్రైనేజీ వ్యవస్థల నిర్వహణ సరిగా లేకపోవడం, జిడ్డుపట్టిన ఎగ్జాస్ట్‌లు, చిమ్నీలు, పొరలు ఊడిన గోడలు, పైకప్పులు, శుభ్రంగా లేని పాత్రలు కూడా తనిఖీల్లో బయటపడ్డాయి. అనుమానాస్పదంగా కనిపించిన 21 ఆహార నమూనాలను సేకరించారు. రామేశ్వరం కేఫ్, ఇష్టా, సాహిబ్స్ బార్బిక్యూ, పక్కా లోకల్, హోటల్ షాదాబ్, షా గౌస్ హోటల్ అండ్ రెస్టారెంట్‌లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేయనున్నారు. మరో మూడు సంస్థలకు షోకాజ్ నోటీసులు ఇచ్చి జరిమానాలు విధించనున్నామన్నారు.

టీజీ సేఫ్ అధికారుల తనిఖీల్లో ఆహార భద్రత నిబంధనలు పాటించని 11 రెస్టారెంట్ల లైసెన్సులను రద్దు చేశారు. తక్షణం కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశించారు. లైసెన్స్ రద్దు అయిన రెస్టారెంట్లలో మోనాస్టరీ, శివానీ ది రెస్టారెంట్ అండ్ బార్, అల్ సబా, లక్కీ మల్టీకుయిజిన్, సాయిరాం మెస్, ఉడిపీస్ ఉపహార్, కోల్ స్పార్క్, కాంచీ కేఫ్, అంతెరా కిచెన్ అండ్ బార్, అమాహ్ తెలుగు కిచెన్ అండ్ బార్, ఫ్యూజన్ 9/అమ్నీషియా స్కైబార్ ఉన్నాయి. మోనాస్టరీలో బొద్దింకలు, ఎలుకల బెడదతోపాటు ఫంగస్ పట్టిన కూరగాయలు, పాడైన గుడ్లు, కాలం చెల్లిన ఆహార పదార్థాలు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కోల్ స్పార్క్‌లో ఫంగస్ కనిపించిన 22 కిలోల వేరుశెనగలు, 25 కిలోల మిరియాలు, 8.9 కిలోల జీడిపప్పును అక్కడికక్కడే తొలగించారు. మరికొన్ని చోట్ల పాడైన కూరగాయలు, పురుగులు పట్టిన ముడిసరుకు, కాలం చెల్లిన పదార్థాలను పారబోశారు.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిదాయకం

- ఘనంగా వీరనారి ఐలమ్మ 131వ జయంతి
- ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కలెక్టర్
- అణిచివేతలను ఎదుర్కొన్న వీరవనిత: మల్లేష్ యాదవ్



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు

## ఎంఎంసీ కమిషనర్‌ను కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుమూల పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి**

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఉప్పల్ సర్కిల్‌లో చాలా కాలం గా కొన్ని అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, పలు కాలనీవాసులతో కలిసి శనివారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డిని కలిశారు.



# సిఎస్ఐఆర్-ఎన్జీఆర్ఐలో ఘనంగా 85వ వ్యవస్థాపక దినోత్సవం

**ఉప్పల్,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి :**కౌన్సల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) ఆధ్వర్యంలోని భారతదేశంలోని ప్రముఖ భూవైజ్ఞానిక పరిశోధనా సంస్థల లో ఒకటైన సిఎస్ఐఆర్ – నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్సిటుటాట్ (సిఎస్ఐఆర్ ఎన్జిఆర్ ఐ),సిఎస్ ఐఆర్ యొక్క 85వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓపెన్ డేను నిర్వహించింది. శాస్త్రీయ పరిశోధన,సమాజం మధ్య అంతరా న్న తగ్గించడం, శాస్త్రీయ జిజ్ఞాసను పెంపొందించడం, ముఖ్యంగా యువత మెదళ్ళలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు సాధారణ ప్రజలు దాదాపు 5000 మంది హాజరయ్యారు. సందర్శకులు సంస్థ యొక్క అత్యధునిక ప్రయోగశాలలు, వేధశాలలు, పరిశోధన సౌకర్యాలను గురించి తెలుసుకోవడానికి, శాస్త్రవేత్త లతో సంభాషించడానికి, పరస్పర సంవాదాత్మక ప్రదర్శిత వస్తువులు,



# తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వీర నారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథి ఉప్పల్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్ ,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి :** తెలంగాణ సాయుధ పోరాటం లో ధైర్యసాహసాలతో ప్రజల్లో చైతన్యం రగిలించిన వీరనారి చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలను తెలంగాణ రజక సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణికగా ఐలమ్మ నిలిచారని అన్నారు. తెలంగాణ



సాయుధ పోరాట కాలంలో ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం సాగించిన పోరాటం నేటి తరానికి సైతం స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటాన్ని



స్మరించుకోవడంతో పాటు, ఆమె స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తి.. తరతరాలకు ఆదర్శం

**ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి**

**ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):** పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిని నేటి తరం కొనసాగించాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం చేవెళ్లలోని ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డితో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్యాయాన్ని, అణచివేతను ఎదిరించి హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పేదల పక్షాన నిలిచిన ఆమె ధైర్యాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు, శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, ధవల్గారి గోపాల్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చాన్ పాషా, లావణ్య శంకర్, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, కేసారం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, యూత్ కాంగ్రెస్



మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి,బుర్ల మహేష్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ లియాకత్, శ్రీ పాల్, రజక సంఘం అధ్యక్షుడు శివకుమార్, సాయి గౌడ్, రజక సంఘం నాయకులు శ్రీరామ్, శ్రీనివాస్, శివ, రాజు, రవి, పాండు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

**ఎంఎంసీ కమిషనర్‌ను కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుమూల పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి :** అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఉప్పల్ సర్కిల్‌లో చాలా కాలం గా కొన్ని అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, పలు కాలనీవాసులతో కలిసి శనివారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఇదే పనులపై జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి శ్రీధర్‌బాబు ఆమోదించిన పనుల వివరాలను సైతం అందచేశారు. నిధులు మంజూరు చేసి పనులను చేపట్టాలని కోరారు. పనులు చేపట్టాల్సిన కాలనీలు. పనుల వివరాలు శ్రీ సాయి కాలనీ, శేష సాయి నగర్, అమృత కాలనీ, మల్లికార్జున నగర్, ఉప్పల్ హిల్స్, ఓల్డ్ విలేజ్ మరియు లక్ష్మారెడ్డి కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం,ఉప్పల్ శ్రీ శ్రీ నగర్, ముదిరాజ్ సంఘంలో కమ్యూనిటీ హాల్‌కు సంబంధించి లిఫ్ట్,



ఫ్లోరింగ్ మరియు ఎలివేషన్ వంటి మిగిలిన పనులు, సీనియర్ సిటిజన్ భవనం, గాంధీ నగర్‌లోని నవోదయ యువజన సంఘంలో పనులు. చిల్కానగర్ క్రిస్టియన్ స్మశాన వాటిక, కురుమ సంఘం స్మశాన వాటిక, ముదిరాజ్ స్మశాన వాటిక రెడ్డి స్మశాన వాటికల అభివృద్ధి.ఉప్పల్ –శ్రీ శ్రీ నగర్ కాలనీ ప్రధాన రోడ్డులో సెంట్రల్ మీడియన్ నిర్మాణం. ఉప్పల్ – ఎస్ ఎన్ కాలనీలో స్టోర్మ్ వాటర్ ( ఎస్ డబ్ల్యు ) నెట్‌వర్క్, సీసీ (సీసీ ) రోడ్ల సమగ్ర అభివృద్ధి. రామాంతపూర్‌లో గాంధీ నగర్



కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రామంతాపూర్ శాంతి నగర్‌లో స్టోర్మ్ వాటర్ ( ఎస్ డబ్ల్యు ) డ్రైన్ నిర్మాణం.ఈ కార్యక్రమం లో రామంతాపూర్, బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షులు సందీప్, ఆగం రెడ్డి, రఫిక్, కొంపల్లి బాల్ రాజ్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ముల్కలపల్లి రాజేష్ ముదిరాజ్,కాప్రా సాయి గౌడ్, గంగపుత్ర విజయ్ భాస్కర్, షాగా శ్రీధర్, బల్రామ్, మంచాల రఘు, భాస్కర్, అనూప్ చారి, కిరణ్, మనీ, నాగయ్య, జేమ్స్, గాంధీ, శ్రీనివాస్ గౌడ్, గట్టయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తెగువకు నిలువెత్తు నిదర్శనం చాకలి ఐలమ్మ

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**నిడదవెల్లి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే**

**విగ్రహం దాత:– మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్**

**హాజరైన మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**

**కొత్తూరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఆత్మగౌరవ ధిక్కార స్వరం..రాష్ట్ర తెగువకు ఆమె నిలువెత్తు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కొనియాడారు.చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కేశంపేట్ మండలంలోని నిడదవెల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య



యాదవ్,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ హాజరై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఐలమ్మ విగ్రహం దాత కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్కు రజక సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ..నాటి భూస్వాములను ఎదిరించి ధిక్కార స్ఫూర్తిని..నాటి చట్టాల పరిధిలో న్యాయస్థానంలోనూ పోరాడి గెలిచి ప్రజాస్వామిక నిబద్ధతను ప్రదర్శించిన ఐలమ్మ పోరాటం



నేటి తరానికి ఆదర్శనీయమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రశంసించారు.ప్రజా ఆకాంక్షలకు వ్యతిరేకంగా సాగుతున్న,అస్తవ్యస్త పాలనా రాజకీయ పరిస్థితుల్లో ఆమె ప్రజాస్వామిక పోరాట స్ఫూర్తి, ప్రదర్శించిన రాష్ట్ర తెగువ నేటి యువతకు అనుసరణీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేశంపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, నిడదవెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, సంగెం సర్పంచ్ వేణు,మాజీ వైస్ ఎంపీపీ సురేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,రాంబాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పోరాట పటిమకు ప్రతీక చాకలి ఐలమ్మ

**ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: వడ్డెర భీమ్‌రాజ్**

**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పీ) సరూర్‌నగర్ మండల అధ్యక్షుడు వడ్డెర భీమ్‌రాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శనివారం చింతలకుంటలోని ఆమె విగ్రహానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వడ్డెర భీమ్‌రాజ్ మాట్లాడుతూ.. సామాజిక అసమానతలు, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. తనకు ఎదురైన ప్రతికూల పరిస్థితులను లెక్కచేయకుండా హక్కుల కోసం నిలబడిన ఆమె ధైర్యం, ఆత్మవిశ్వాసం, పోరాట పటిమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ జీవితం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని, అణగారిన ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఉద్యమ స్ఫూర్తి అని భీమ్‌రాజ్ అన్నారు. ఆమె చూపిన బాటలో నడుస్తూ సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ ఆశయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి



బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు బత్తిన సుధాకర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ మాదిగ, అనంత నరసింహ మాదిగ (ఎంఎస్‌పీ), మన్సూరాబాద్ డివిజన్ (ఎంఎస్‌పీ) అధ్యక్షుడు, డివిజన్ నాయకుడు నర్రా శ్రీనివాస్ మాదిగ, శివ పద్మశాలి తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ఉప్పల్,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి** :తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రామంతపూర్‌లో ఘనంగా నివాళులు అర్పించారు.రామంతపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే



బండారి లక్ష్మారెడ్డి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తి తెలంగాణ సమాజానికి ఎప్పటికీ ఆదర్శమని అన్నారు. మహిళా శక్తికి, సామాజిక న్యాయ పోరాటానికి ఆమె జీవితం ఒక గొప్ప స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు రామంతపూర్ రజక సంఘం నాయకులు, సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ స్మశాన వాటికలో ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలి

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందాముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మండముల పరమేశ్వర రెడ్డి సమక్షంలో చిలుకనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ క్రైస్తవ శ్మశాన వాటికలో ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఎంఎంసి కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి కి



వినతిపత్రాన్ని వినయపూర్వకంగా సమర్పించారు.తన నిరంతర పర్యవేక్షణతో ఎంఎంసి పరిధి లో గణేష్ నవరాత్రి ఉత్సవాల ను విజయవంతం చేసిన ఎంఎంసి కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి ని, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మండముల పరమేశ్వర రెడ్డి సమక్షంలో చిలుకనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ సన్మానించారు. చిలుకనగర్ డివిజన్‌లోని క్రైస్తవ శ్మశాన వాటికలో సౌకర్యాల కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుండగా సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ విజయ కృష్ణ రెడ్డి కి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. దీనికి స్పందించిన కమిషనర్, సంబంధిత సౌకర్యాలను తక్షణమే కల్పించేందుకు దుద్దిల్ల శ్రీధర్ బాబుతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొంపల్లి బాల్‌రాజ్ బీరపగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆగం రెడ్డి, రామాంతపూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు రఫీక్, చిల్కానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లపు శ్రీకాంత్ యాదవ్, బలరాం, లోకయ్య, కిరణ్,ఈ కార్యక్రమంలో చిల్కానగర్ క్రైస్తవ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మారపాక నాగయ్య, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకనగర్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ఘనంగా నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,సెప్టెంబర్ 26,ప్రజా జ్యోతి:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిలుకనగర్‌లో ఘనంగా నివాళులు అర్పించారు.చిలుకనగర్ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి



లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తి తెలంగాణ సమాజానికి ఎప్పటికీ ఆదర్శమని అన్నారు. మహిళా శక్తికి, సామాజిక న్యాయ పోరాటానికి ఆమె జీవితం ఒక గొప్ప స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా వినాయకుని నిమజ్జనం

**లడ్డు వేలం పాటలో 1,40,000 రూపాయలకు దక్కించుకున్న ఉప సర్పంచ్ ఎడ్ల శ్రీశైలం యాదవ్**





**నందిగామ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)** నందిగామ మండల పరిధిలోని మేక కూడా గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని వద్ద అన్నదానం లడ్డు వేలం పాట ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప సర్పంచ్ శ్రీశైలం యాదవ్ ఒక్క లక్ష 40 వేల రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నానని అన్నారు ఆటపాటలతో బ్రాండ్ భజనలతో వినాయకుని నిమర్జనం ఘనంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మేకప్ రాజు ముదిరాజ్ వెంకటేష్ కుమార్ వంశీ వివేకానంద యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అణచివేతపై పోరాటానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**శంషాబాద్ మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్**

**శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**

**పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** అన్యాయాన్ని, అణచివేతను ఎదిరించి హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ జీవితం తెలంగాణ సమాజానికి స్ఫూర్తిదాయకమని శంషాబాద్ మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామంలో మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుంచి వచ్చిన చాకలి ఐలమ్మ తన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడంతో పాటు పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన ధీరవనితగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. అన్యాయానికి తలొగ్గకుండా హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు, సామాజిక న్యాయం కోసం ధైర్యంగా నిలబడేందుకు ఐలమ్మ జీవితం మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్మరించుకోవడమే కాకుండా, ఆమె పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో పెద్ద తుప్పర సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్, ఉపసర్పంచ్ దిద్యాల శేఖర్, వార్డ్ సభ్యులు నరేష్ కుమార్, సునీత రాజు, డైరెక్టర్ దిద్యాల గౌతమ్,నాయకులు దిద్యాల శశికాంత్, రాజు, విజయ్, శ్రీచరణ్, చిత్ర దాసు, బంగారం ఆంజనేయులు, ఎండి ఆజం, సురేష్, చెన్నకేశవ్, వెంకటయ్య, పోచయ్య, రమాకాంత్, శేఖర్, గోవర్ధన్, సందీప్,స్వామి, సతీష్, రాములు,శ్రీకాంత్, పరశు

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిదాయకం..

**ఘనంగా వీరనారి ఐలమ్మ 131వ జయంతి**

**ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కలెక్టర్**

**అణిచివేతలను ఎదుర్కొన్న వీరవనిత: మల్లేష్ యాదవ్**



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమం బలోపేతమైందని, తద్వారా లక్షలాది ఎకరాల భూమి పేద ప్రజలకు పంపిణీ అయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వంటి మహనీయుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు.

**అణిచివేతలను ఎదుర్కొన్న వీరవనిత..**

కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మన్ జి. మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. 1895లో జన్మించి 1985లో మరణించిన వీరనారి చాకలి ఐలమ్మ తన జీవితంలో అనేక కష్టాలను, అణచివేతలను ఎదుర్కొని ప్రజల కోసం పోరాడారని తెలిపారు. పాలకుర్తి ప్రాంతంలో కౌలుకు భూమి తీసుకుని వ్యవసాయం చేస్తూ, తన పంటను దోపిడీ చేసేందుకు ప్రయత్నించిన దొరల ఎదుట ధైర్యంగా నిలబడి తన హక్కుల కోసం పోరాడిన వీరవనితగా ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మాత్రమే కాకుండా, నేటి తరానికి దిక్సూచిగా నిలిచిన స్ఫూర్తిదాత అని మల్లేష్ యాదవ్ కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తితో యువత తప్పుడు మార్గాలకు దూరంగా ఉండి, సామాజిక చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహిస్తూ సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి శివ ఆశిష్ సింగ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కేసు రామ్, రజక సంఘం నాయకులు అజయ్, దశరథ్, శ్రీరాములు, వడ్డెర సంఘం నాయకులు వరికుప్పల సుధాకర్, బీసీ వెల్ఫేర్ హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండ ఆంజనేయులు, బీసీ సంఘం నాయకులు అచ్చన నరసింహ, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ 2వ వార్షికోత్సవ వేడుకలు

**ఉత్తమ సొసైటీ" అవార్డు అందుకున్న వాసుదేవ్ కోఆపరేటివ్ సొసైటీ**

**రెండు సంవత్సరాల కాలంలో 25 వేల కోట్ల రుణాలను అందించాం**

**పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళలకే అధిక ప్రాధాన్యత**

**రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో బ్రాంచ్ లను ఏర్పాటు చేసేందుకు సన్నద్ధం**

**భవిష్యత్తులో 2లక్షల మందికి చేరుకోవాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం**

**వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ కావూరి రామారావు**







**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో 2వ వార్షికోత్సవ వేడుకలు శనివారం షాపూర్ నగర్ లోని శుభం హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, సిబ్బంది, డైరెక్టర్లు, శ్రేయోభిలాషులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. 24 ఆగస్టు 2024న ప్రారంభమైన వాసుదేవ్ సొసైటీ తన రెండేళ్ల ప్రయాణంలో సాధించిన ప్రగతి, సభ్యులకు అందిస్తున్న సేవలు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను ఈ సందర్భంగా వివరించింది.

**వాసుదేవ్ సొసైటీకి "ఉత్తమ సొసైటీ" అవార్డు**

వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యమైన ఘట్టంగా తెలంగాణ ప్రభుత్వ సహకార సంఘాల శాఖ ద్వారా వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడకు "ఉత్తమ సొసైటీ" అవార్డు లభించిన విషయాన్ని వెల్లడించారు. సొసైటీ పనితీరు, సభ్యులకు అందిస్తున్న సేవలు, సహకార రంగంలో అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించడం వాసుదేవ్ సొసైటీకి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.
ఈ అవార్డు సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, సభ్యులు, శ్రేయోభిలాషుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపు అని యాజమాన్యం పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వ సహకార సంఘాల శాఖతో పాటు సంబంధిత సహకార శాఖ అధికారులు అందించిన ప్రోత్సాహానికి సొసైటీ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ కావూరి రామారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీడిమెట్ల సిఐ కె రవికుమార్, డి ఎం డ హెచ్ ఓ కావూరి మల్లికార్జునరావు, ఇండియన్ బ్యాంక్ రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రామారావు, కోస్టల్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ టి ఈశ్వరచంద్ర రావు, ఇండస్ట్రియలిస్ట్, ఎబిలిటీ ఇంజినీరింగ్ ఆదినారాయణ, జాగృతి అర్బన్ బ్యాంక్ ప్రొఫెషనల్ డైరెక్టర్ శ్రీరామ్ బాబుజి, రామకృష్ణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి లు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**వాసుదేవ్ సొసైటీ ప్రగతి ప్రస్థానం**

వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సభ్యుల్లో పొదుపు అలవాటును పెంపొందించడం, ఆర్థిక క్రమశిక్షణను ప్రోత్సహించడం, పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడం, అవసరమైన సమయంలో సభ్యులకు రుణ సదుపాయాలను అందించడం అనే లక్ష్యాలతో ప్రారంభమైంది. ప్రారంభమైన రెండు సంవత్సరాల వ్యవధిలోనే సొసైటీ తన కార్యకలాపాలను క్రమంగా విస్తరించుకుంటూ ముందుకు సాగుతోంది.
ప్రస్తుతం సొసైటీకి దాదాపు 5,000 మంది సభ్యులు, సుమారు 30 మంది సిబ్బంది ఉన్నారు. జీడిమెట్ల, ఉప్పల్, రాంపల్లి క్రాస్ రోడ్, కూకట్ పల్లి, శంషాబాద్ ప్రాంతాల్లో శాఖల ద్వారా సభ్యులకు సేవలు అందిస్తోంది. సభ్యుల అవసరాలకు అనుగుణంగా సేవింగ్స్ అకౌంట్లు, ఫిక్స్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, మంత్లీ ఇన్కమ్ స్కీమ్, రుణ సదుపాయాలు వంటి వివిధ ఆర్థిక సేవలను అందిస్తోంది. ఈ సందర్భంగా వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ కావూరి రామారావు మాట్లాడుతూ, వాసుదేవ్ సొసైటీకి లభించిన "ఉత్తమ సొసైటీ" అవార్డు ఒక్కరి కృషికి సంబంధించినది కాదని, ఇది సభ్యులు, డైరెక్టర్లు, సిబ్బంది, శ్రేయోభిలాషుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపు అని అన్నారు. సభ్యులు తమపై ఉంచిన నమ్మకం, విశ్వాసమే వాసుదేవ్ సొసైటీ అభివృద్ధికి ప్రధాన బలమని తెలిపారు. వాసుదేవ్ సొసైటీ లక్ష్యం కేవలం ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం మాత్రమే కాదని, సభ్యుల ఆర్థిక అవసరాలకు అండగా నిలిచి, పొదుపును ప్రోత్సహించి, పరస్పర సహకారంతో సమిష్టి ఆర్థిక అభివృద్ధికి బలమైన వేదికగా సొసైటీని తీర్చిదిద్దడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.

భవిష్యత్ ప్రణాళికలు

రాబోయే రోజుల్లో వృత్తిపరమైన నిర్వహణ, మెరుగైన సభ్య సేవలు, సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత సేవలు, బాధ్యతాయుతమైన రుణ విధానాలు, సేవా విస్తరణ ద్వారా సొసైటీని మరింత బలోపేతం చేయాలని యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. పారదర్శకత, మంచి పాలన, నిబంధనల పాటింపు, సభ్యుల విశ్వాసం ప్రధానంగా తీసుకుని స్థిరమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని యాజమాన్యం తెలిపింది. 2వ వార్షికోత్సవం సందర్భంగా సభ్యులు, సిబ్బంది చేసిన సేవలను గుర్తించి అభినందించారు. సొసైటీ భవిష్యత్ ప్రణాళికలను కూడా ఈ సందర్భంగా వివరించారు.

**వాసుదేవ్ ప్రస్థానంలో మరో మైలురాయి**

తెలంగాణ ప్రభుత్వ సహకార సంఘాల శాఖ నుండి లభించిన "ఉత్తమ సొసైటీ" అవార్డు వాసుదేవ్ సొసైటీ ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందని యాజమాన్యం పేర్కొంది. ఈ గుర్తింపు భవిష్యత్తులో మరింత బాధ్యతతో, మెరుగైన సేవలతో సభ్యులకు సేవ చేయడానికి ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.
సొసైటీ అభివృద్ధికి సహకరిస్తున్న సభ్యులు, డైరెక్టర్లు, సిబ్బంది, సహకార శాఖ అధికారులు, అతిథులు, శ్రేయోభిలాషులందరికీ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందానగర్,గంగారం లోని హోప్ ఫౌండేషన్ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఉదయం 11 గంటల నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చిన నిరుపేదలు,వృద్ధులు, వికలాంగులు, నిరాశ్రయులకు కడుపునిండా భోజనం పెట్టారు. ఈ కార్యక్రమంలో దాదాపు 3200 మందికి పైగా పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఆకలితో ఎవరూ ఉండకూడదు, ఆకలి బాధ తీర్చడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు అనే గొప్ప సంకల్పంతోనే మేము ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించాము.గత 5 సంవత్సరాలుగా నిరంతరాయంగా ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము.సమాజ సేవే మా ప్రధాన లక్ష్యం. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి రోజూ అన్నదానం చేసేలా కృషి చేస్తాము.మా ఈ సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి హోప్ ఫౌండేషన్ సభ్యులు,వాలంటీర్లు,స్థానిక యువకులు ఎంతో కృషి చేశారు. కార్యక్రమం అనంతరం స్థానిక ప్రజలు ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, సభ్యులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించిన సిద్ధి వినాయక కమిటీ





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే తారా నగరంలో సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యంగా గ్రామ పెద్దలకు, ప్రముఖులకు, వర్తక సంఘాల ప్రతినిధులకు, ఉత్సవ కమిటీ సభ్యులకు, అలాగే కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరించిన పోలీసు అధికారులకు, సీఎంసి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు.అదేవిధంగా, శనివారం స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని పద్మావతి జ్యువెలర్స్ వారు ?3,75,000లకు దక్కించుకున్నారు. వారికి స్వామివారి ఆశీస్సులతో జీవితంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రారంభం నుంచి చివరి వరకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి పేరుపేరునా ధన్యవాదాలు.

# సీఎంఆర్ఎఫ్-- ఎల్ ఓ సి అంశాలపై ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి :** ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) కింద జారీ అయ్యే ఎల్ వో సి లకు సంబంధించిన అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీఎం ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్ ను కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం అవసరమైన సీఎంఆర్ఎఫ్ -- ఎల్ ఓ సి ల మంజూరు, దరఖాస్తులు, సంబంధిత సమస్యలపై ఎమ్మెల్యే ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్ తో చర్చించారు.అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు వైద్యపరంగా ఇబ్బందులు కలగకుండా సీఎంఆర్ఎఫ్ -- ఎల్ ఓ సి ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాక్షి రిపోర్టర్ ఆదిమూలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లు విజయవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుమూల పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,సెప్టెంబర్ 26,ప్రజా జ్యోతి :** మల్కాజిగిరి కమిషనర్ వినయ్ కుమార్ రెడ్డి ని, శానిటేషన్ ఇంచార్జ్ రఘు ప్రసాద్ ను కలిసి గణేష్ నిమజ్జన ఏర్పాట్లు విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలియజేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ,రామంతాపూర్, బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షులు సందీప్, ఆగం రెడ్డి, రఫిక్, కొంపల్లి బాల్ రాజ్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ముల్కలపల్లి రాజేష్ ముదిరాజ్, కాప్రా సాయి గౌడ్, గంగపుత్ర విజయ్ భాస్కర్, షాగా శ్రీధర్, బల్రామ్, మంచాల రఘు, భాస్కర్, అనూప్ చారి, కిరణ్, మనీ, నాగయ్య, జేమ్స్, గాంధీ, శ్రీనివాస్ గౌడ్, గట్టయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.గణేష్ నిమజ్జనం విజయవంతంగా పూర్తయ్యేందు కు కృషి చేసిన ఎం ఎం సి అధికారులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు. మీ అందరి కృషి అభినందనీయం అని అన్నారు

# బోయిన్‌పల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు




**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు బోయిన్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక అభివృద్ధి సేవా సంఘం, బోయిన్‌పల్లి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. మాజీ కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, ఆత్మగౌరవ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో రజక అభివృద్ధి సేవా సంఘం ప్రతినిధులు, నాయకులు, స్థానికులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొల్తూరు లో ఘనంగా వినాయకుని నిమజ్జనం

రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వినాయకుని లడ్డూకు భారీ డిమాండ్

వేలంపాటలో రూ.6లక్షల 30 వేలకు దక్కించుకున్న మంద బ్రదర్స్

**శామీర్ పేట్, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూరు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన ఊరేగింపులో గ్రామంలోని యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లు, భక్తి గీతాలు, గణపతి నామస్మరణతో కొల్తూరులో పండుగ వాతావరణం నెలకొంది. యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు సైతం కార్యక్రమంలో పాల్గొని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. ఇదిలా ఉండగా వినాయకుడి లడ్డూను వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో లడ్డూకు భారీ డిమాండ్ ఏర్పడగా, అదే గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మంద సుధాకర్ రెడ్డి (మంద బ్రదర్స్) రూ.6 లక్షల 30వేలకు లడ్డూను దక్కించుకున్నారు. గణనాథుడి లడ్డూ ప్రసాదాన్ని వేలంలో దక్కించుకోవడం సంతోషంగా ఉందని మంద బ్రదర్స్ తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులు, యువకులు కలిసి వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు.



# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

అలరించిన భరతనాట్య ప్రదర్శన

**ఉప్పల్, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి,** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం పూజిత బంధువుల శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, నర్తన గణపతి , శ్లోకముల, జతిస్వరం, నటేశ కౌతం, అలరిపు, రంగ పూజ శబ్దం, భో శంభో, పంచమూర్తి కౌతం, శ్యామలే మీనాక్షి, తోడయా మంగళం, గణేశా పంచరత్న మొదలైన అంశాలను కళాకారులూ మనస్వి, రుద్రాక్ష, దితి, కృతి, శరణ్య, శ్రీనిక, సాన్విక, భావిక, ఆరుషి తరుణీ, నేత్ర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




# ఫెడరల్ బ్యాంక్ గన్నర్స్ సోల్జరథాన్‌లో లోయోలా అకాడమీ విద్యార్థుల స్వచ్ఛంద సేవ

**మేడ్చల్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** ఫెడరల్ బ్యాంక్ గన్నర్స్ సోల్జరథాన్ హైదరాబాద్--2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో సికింద్రాబాద్ అల్వాల్‌లోని లోయోలా అకాడమీ డిగ్రీ & పీజీ కళాశాల బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్ & కాగ్నిటివ్ సిస్టమ్స్) విద్యార్థులు పాల్గొన్నారు. కమ్యూనిటీ ఔట్రీచ్ ప్రోగ్రామ్ 'ప్లానెట్'లో భాగంగా శనివారం ఉదయం 7.30 గంటల నుంచి విద్యార్థులు వివిధ సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహకారం అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.బి. బాబు మార్గదర్శకత్వంలో, కరస్పాండెంట్ డా. రెక్స్ ఏంజెలియో, వైస్ ప్రిన్సిపాల్స్ సహకారంతో కార్యక్రమం నిర్వహించారు. విభాగాధిపతి ఎం. రవి సమన్వయంతో విద్యార్థులు బిబ్‌ల పంపిణీ, గూడీ బ్యాగుల ప్యాకింగ్, స్పాట్ రిజిస్ట్రేషన్, హెల్ప్‌డెస్క్ సేవలు, ఇన్వెంటరీ, లాజిస్టిక్స్, క్యూ నిర్వహణ తదితర బాధ్యతలను నిర్వర్తించారు. రన్నర్లకు మార్గనిర్దేశం చేయడంతో పాటు రిజిస్ట్రేషన్ వివరాల పరిశీలన, రేస్ టీ-షర్టులు, బిబ్‌ల పంపిణీ, సందేహాల నివృత్తిలో సహకరించారు. ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, సోల్జరథాన్ కోఆర్డినేటర్లు డా. సారిక శర్మ, శ్రీ వినయ్ కుమార్‌లతో కలిసి విద్యార్థులు కార్యక్రమ ఏర్పాట్లలో చురుకుగా పాల్గొన్నారు. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీ స్టీఫెన్ అసీర్వాదం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ స్వచ్ఛంద సేవ ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్, టీమ్‌వర్క్, నాయకత్వం, సమయపాలన, సంస్థాగత నైపుణ్యాలతో పాటు బాధ్యత, క్రమశిక్షణ, సమాజ సేవ పట్ల నిబద్ధత పెరిగిందని కళాశాల ప్రతినిధులు తెలిపారు.



# మధుబాన్ కాలనీలో గణనాథుని లడ్డు వేలం పాట

మొదవ లడ్డు 3.01 లక్షలకు నరేష్ రెడ్డి కైవసం

రెండవ లడ్డు 1 లక్షకు పటేల్ పుండరీకం కైవసం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవ్‌పల్లి డివిజన్ మధుబాన్ కాలనీలో గల్లీ కా గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని లడ్డు వేలం పాట కోలాహాలంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం 11 రోజులు పాటు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుని లడ్డుని వేలంలో మొదటి లడ్డును నరేష్ రెడ్డి 3,01 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. రెండవ లడ్డును పటేల్ పుండరీకం 1 లక్ష రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్నారు. వేలంలో దక్కించుకున్న లడ్డూను, ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి వారి చేతుల మీదుగా శాలువాలతో సన్మానించి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో ఇంత ఘనంగా నిమర్జనం వేడుకలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులందరికీ లడ్డు దక్కించుకున్న విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అచ్చిరెడ్డి, బుచ్చిరెడ్డి, రాజ్ కుమార్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జయసింహారెడ్డి, నర్సిరెడ్డి, జనార్దన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, భక్తులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయం

ఐలమ్మ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలి: డిసి సత్యనారాయణ రెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో నిలిచి, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని ఆదిబట్ల సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని రాగన్నగూడ కార్యాలయం వద్ద శుక్రవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్యాయాన్ని ఎదిరించి, అణగారిన ప్రజల హక్కుల కోసం ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో స్ఫూర్తిదాయకంగా నిలిచిపోయిందన్నారు. భూమి కోసం, పేద ప్రజల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, తెగువ, పట్టుదల ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని, అన్యాయంపై పోరాటానికి ప్రతీకగా నిలిచిన వీరనారి అని సత్యనారాయణ రెడ్డి అన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆమె చూపిన మార్గాన్ని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ఆమె అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈ భిక్షపతి, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

# గ్యాస్ పైప్‌లైన్ వివాదంపై ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి అవేదన

ఆరోపణలకు ఆధారాలు చూపించాలి.. గ్రామ ప్రజల అభిప్రాయమే కీలకం

గ్రామంలోకి గ్యాస్ పైప్‌లైన్‌ను అనుమతించేది లేదన్న ఉపసర్పంచ్



**షాద్ నగర్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో గ్యాస్ పైప్‌లైన్‌కు సంబంధించి నెలకొన్న వివాదంపై ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి స్పందించారు. శనివారం వార్డు సభ్యులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై కాంట్రాక్టర్ నవీన్ గౌడ్ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతోనే గ్యాస్ పైప్‌లైన్ విషయంలో అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిపారు. పైప్‌లైన్ వల్ల భవిష్యత్‌లో అనుకోని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందనే ఆందోళనతోనే గ్రామంలోకి గ్యాస్ పైప్‌లైన్ రాకుండా అడ్డుకున్నామని వివరించారు. తనపై ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడం సరికాదని, ఆరోపణలకు సంబంధించి ఆధారాలు ఉంటే వాటిని చూపించాలని శంతన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆధారాలు లేకుండా అనవసరమైన ఆరోపణలు చేస్తూ తనను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు. గ్రామ ప్రజలందరూ తీర్మానం ప్రకారం గ్యాస్ పైప్‌లైన్ గ్రామం మీదుగా వెళ్లేందుకు అంగీకరిస్తే తాము కూడా అందుకు సమ్మతిస్తామని తెలిపారు. అయితే గ్రామ ప్రజలు గ్యాస్ పైప్‌లైన్ వద్దని స్పష్టంగా చెబితే మాత్రం గ్రామంలోకి పైప్‌లైన్‌ను తీసుకురావడానికి అనుమతించబోమని అన్నారు. కాంట్రాక్టర్ నవీన్ గౌడ్ తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించే వరకు గ్రామంలోకి గ్యాస్ పైప్‌లైన్ తీసుకురావడానికి తాము అంగీకరించబోమని ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో గ్రామ ప్రజల అభిప్రాయానికే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.

# సెల్ఫీ వీడియో విత్ మట్టి గణేష్ లక్కీ డ్రా కార్యక్రమం

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన సెల్ఫీ వీడియో విత్ మట్టి గణేష్ లక్కీ డ్రా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, అల్విన్ కాలనీ తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..చేతుల మీదుగా లక్కీ డ్రా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మట్టి వినాయక విగ్రహాల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. మట్టి గణేష్ విగ్రహాలను ప్రోత్సహిస్తూ, పర్యావరణ హితమైన వినాయక చవితి వేడుకలకు ప్రజలు ముందుకు రావాలని మిరియాల ప్రీతమ్ గారు పిలుపునిచ్చారు. లక్కీ డ్రాలో పాల్గొన్న 1.మొదటి బహుమతి 35,000/- ఆర్. శ్రీయాన్స్ దీప్తిశ నగర్ డివిజన్, 2.రెండో బహుమతి 20,000/- రవిశంకర్ మదినగూడ డివిజన్, 3.మూడో బహుమతి 15,000/-
కె. వసుంధర చందానగర్ డివిజన్,.. మరో 10 మంది విజేతలకు కుక్కర్స్ గెలుచుకున్న విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, వెంకటేశ్వరరావు, కృష్ణ, జగన్నాధ రావు, మూర్తి, రామాంజనేయులు, పరదేశి నాయుడు, చలం, నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ప్రేమ ఎంత గొప్పదో, డాక్టర్ సేవా అంతే గొప్పది

జిమ్స్ వైద్య శిబిరం విజయవంతం

డాక్టరు: సురేఖ, రాజకుమార్



**నందిగామ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)** నందిగామ మండల కేంద్రంలో జిమ్స్ హోమియోపతి మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు అమ్మ జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మ ని ఇస్తారు అమ్మ ప్రేమ ఎంత గొప్పదో డాక్టర్ సేవ కూడా అంతే గొప్పదని అన్నారు వందమందికి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు సంధ్య లావణ్య ప్రశాంతి మౌనిక వైద్య సిబ్బంది మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొని సింబయాసిస్ విద్యార్థులు పాల్గొన్నారు

# తెగువకు ప్రతిరూపం.. ఐలమ్మ

ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్



**చేవెళ్ల, సెప్టెంబరు 26(ప్రజా జ్యోతి):** అణిచివేతను అన్యాయాన్ని ఎదిరించిన హక్కుల కోసం పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఆమె విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. ఎదురైన ఎన్ని ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా అణచివేతకు వ్యతిరేకంగా నిలిచిన ఆమె ధైర్యం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ జీవితం కేవలం చరిత్ర పాఠం కాదని.. హక్కుల కోసం ప్రశ్నించే ధైర్యాన్ని నేర్పే స్ఫూర్తి పాఠమని అన్నారు. ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. యువత ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు శివకుమార్, రామా గౌడ్, నత్తి కృష్ణారెడ్డి, చందు, బ్యాగరీ నరసింహులు, ఊరడి రాంప్రసాద్, భాస్కర్ రెడ్డి, చాకలి కృష్ణ, శంకరయ్య, ప్రవీణ్ బాలు, హైమద్, రజక సంఘం నాయకులు వెంకటేష్, రవి, శ్రీరామ్, శ్రీనివాస్, రాజు, బాలు, సత్తయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిలటరీ ఇంజనీరింగ్ సర్వీస్ 104వ దినోత్సవం


బోయిన్ పల్లి, సెప్టెంబర్ 26.(ప్రజా జ్యోతి): మిలటరీ ఇంజనీరింగ్ సర్వీస్ (ఎం ఈ ఎస్) 104వ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలు సందడి చేశాయి. చిన్నారుల ఆటపాటలు, నృత్య ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం నిర్వహించే ఎం ఈ ఎస్ డే సందర్భంగా ఆర్మీ అధికారులు, సివిల్ అధికారులు, స్థానిక ఉద్యోగుల మధ్య వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, క్యారం బోర్డ్, టేబుల్ టెన్నిస్ తదితర క్రీడల్లో ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు కమాండర్ వర్క్స్ ఇంజనీర్స్ అధికారులు ట్రోఫీలు, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు పరస్పరం ఎం ఈ ఎస్ డే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో జి ఈ సౌత్, జి ఈ నార్త్, జి ఈ గోల్కొండ, సి డబ్ల్యూ ఈ-1, డబ్ల్యూ ఈ-2 అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రాజెక్టుల పురోగతి, భూసేకరణపై కమిషనర్ సమీక్ష

## టి డి ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి, అక్రమ నిర్మాణాలను ఉపేక్షించవద్దు





**ఉప్పల్,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతి, భూసేకరణ ప్రక్రియపై కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ టౌన్ ప్లానింగ్, ప్రాజెక్ట్స్, ల్యాండ్ అక్విజిషన్, లీగల్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, టి డి ఆర్ జారీ, పెండింగ్ ప్రక్రియలు, అభివృద్ధి పనుల అమలు స్థితిగతులను సమీక్షించారు.

**భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి**

వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అంశాలను నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన సమస్యలను సంబంధిత భూయజమానులు, శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సూచించారు.

**టి డి ఆర్ జారీ ప్రక్రియకు ప్రాధాన్యత**

ప్రాజెక్టుల అమలులో జాప్యం లేకుండా టీ డీ ఆర్ జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఇప్పటికే టీడీఅర్ జారీ చేసిన ప్రాంతాల్లో సంబంధిత అభివృద్ధి పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రారంభించాలని ప్రాజెక్టుల అధికారులను ఆదేశించారు.టీ డీ అర్ కు భూయజమానులు ఇప్పటికే సమ్మతి తెలిపిన సందర్భాల్లో, సంబంధిత పత్రాలు ప్రక్రియ లను త్వరితగతిన పూర్తి చేసి టీడీఅర్ ను వీలైనంత త్వరగా జారీ చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

అక్రమ నిర్మాణాలను ఉపేక్షించ వద్దు

మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించిన సందర్భాల్లో చట్టపరమైన నిబంధనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారులు, ఫుట్‌పాత్‌లు, ప్రభుత్వ స్థలాలు ఇతర ప్రజా వినియోగ ప్రాంతాల్లో ఆక్రమణలకు తావులేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని, అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదులను సైతం సకాలంలో పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయంతో కాలపరిమితిలో పనులు భూసేకరణ, టీడీఅర్ ప్రక్రియ, ప్రాజెక్టుల అమలు --- ఈ మూడు అంశాలు పరస్పరం అనుసంధానమై ఉన్నందున టౌన్ ప్లానింగ్, ప్రాజెక్ట్స్, ల్యాండ్ అక్విజిషన్, లీగల్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతి అంశంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, పెండింగ్ అంశాలను గుర్తించి వేగంగా పరిష్కరించాలని సూచించారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ప్రాజెక్టులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా భూసేకరణ నుంచి టీడీఅర్ జారీ, పనుల గ్రౌండింగ్ వరకు ప్రతి దశలో వేగవంతమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ స్పష్టం చేశారు. అదే సమయంలో పట్టణ ప్రణాళిక నిబంధనలు, నిర్మాణ అనుమతులు ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశం లో చీఫ్ ఇంజినీర్ బి.ఎల్. శ్రీనివాస్ రావు, చీఫ్ సిటీ ప్లానర్, ప్రదీప్ కుమార్, అదనపు చీఫ్ సిటీ ప్లానర్ రంజిత్ కుమార్, ప్రాజెక్ట్స్ ఈఈ రోహిణి, టౌన్ ప్లానింగ్ సీపీ కృష్ణమోహన్, శ్రీనివాస్ యాదవ్, ఏసీపీ నరేష్, డీఈ రవీందర్, ఎల్ఏఓ సరిత, జేసీ లీగల్ రవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జన వేడుకలు

## వేలం పాటలో 1,26,116 లకు లడ్డు దక్కించుకున్న యాదగిరి రెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** వనస్థలిపురం ఆటోనగర్‌లో హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. అసోసియేషన్ అధ్యక్షులు పోకూరి శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య గణనాథుడికి నిత్యం విశేష పూజలు నిర్వహించారు. నవరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా శు క్రవారం గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు.

**లడ్డూకు భక్తుల్లో ప్రత్యేక విశ్వాసం**

మండపంలో నవరాత్రుల పాటు పూజలందుకున్న గణపయ్య లడ్డూకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అసోసియేషన్ అధ్యక్షులు పోకూరి శ్రీనివాస్ బాబు తెలిపారు. లడ్డూను దక్కించుకున్న భక్తులకు గణపయ్య ఆశీస్సులతో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసమన్నారు. అందుకే ప్రతి సంవత్సరం లడ్డూ వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ ఏడాది నిర్వహించిన వేలంపాటలో యాదగిరిరెడ్డి రూ.1,26,116లకు లడ్డూను దక్కించుకున్నారని తెలిపారు. గత ఏడాది కూడా యాదగిరిరెడ్డి రూ.1,25,116లకు లడ్డూను దక్కించుకున్నారని గుర్తుచేశారు.

**ఘనంగా నిమజ్జనోత్సవం**

నవరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ సభ్యులు గణనాథుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. గణపయ్య నామస్మరణతో ఆటపాటలు, నృత్యాలతో భక్తులు సందడి చేశారు. అనంతరం భక్తిశ్రద్ధల మధ్య సరూర్‌నగర్ చెరువులో గంగమ్మ ఒడికి గణపయ్యను చేర్చారు.

ప్రతి సంవత్సరం హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలను మరింత ఘనంగా నిర్వహిస్తామని పోకూరి శ్రీనివాస్ బాబు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు, భక్తుల సహకారంతో గణేష్ ఉత్సవాలను భక్తి, ఐక్యత, సేవాభావంతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

**లడ్డు వేలం పాట భక్తుల విశ్వాసానికి ప్రతీక**

లడ్డు వేలంపాట కేవలం ఒక కార్యక్రమం కాదని భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ బాబు అన్నారు. ప్రతి సంవత్సరం భక్తుల సహకారంతో వేడుకలను మరింత ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామని భవిష్యత్తులోనూ ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ వినాయక నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్. వెంకట్రావు, కోశాధికారి కృష్ణారెడ్డి, ధర్మారావు, నర్సిరెడ్డి, యాసిన్, వెంకటేశ్వర్లు, సత్తయ్య గౌడ్, రంగనాథ బాబు, మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, కృష్ణారెడ్డి, సుబ్బారావు, శ్రీనివాస్ రెడ్డి, గిరిబాబు, రాజు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# నిజం పాలనుకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ

**బిఆర్ఎస్ పార్టీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్**

**కాటేదాన్ లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు**




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** నిజం పాలనుకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని బిఆర్ఎస్ పార్టీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన బిడ్డ, దొరల గడీలను బద్దలుకొట్టిన విర వనిత చాకలి ఐలమ్మ 131 జయంతిని పురష్కరిచుకొని కాటేదాన్, మైలార్దేవుపల్లి డివిజన్ల ముఖ్య నాయకులతో కలిసి కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పులా మల వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్బంగా ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన ఐలమ్మ.. నాటి నిజాం పాలనలో, భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా ఆమె పోరాటం చేసి మా భూమి మోసం భుక్తి కోసం కప్పం దొరలకు ఎందుకు కట్టాలి అంటూ తన పొలంలో పండిన ధాన్యాన్ని దొరల పాలు కాకుండా, ప్రాణాలకు తెగించి కాపాడుకున్న వీర వనిత అని కొనియాడారు.ఆమె రగిలించిన ఆ పోరాట స్ఫూర్తి చుట్టుపక్కల గ్రామాలకు వ్యాపించి, నిజాం వ్యతిరేక సాయుధ పోరాటానికి ఒక బలమైన పునాది వేసిందన్నారు.పీడిత ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఆమె ఒక దిక్సూచిలా నిలిచారు. మహిళలు అబలలు కారు, తిరగబడితే రాణి చండిల మారగలరు అని నిరూపించి అన్యాయాన్ని ఎదిరించడంలో ఆమె చూపిన తెగువ, ఆత్మస్థైర్యం నేటి తరానికి ఎంతో ఆదర్శం అన్నారు. అదే మనం ఆమెకు అర్పించే నిజమైన నివాళి అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటయ్య , అక్యాం రాఘువేందర్ యాదవ్, మైసిరెడ్డి, బాలరాజు యాదవ్, అశోక్ కుమార్, రామస్వామి, జగదీష్, భగవాన్ దాస్, సునీల్, పద్మ, పుష్ప రాజు, మోహన్, శేఖర్ తద పాల్గొన్నారు.

# చిన్నారి మూత్రనాళంలో అరుదైన రాయి.. అత్యాధునిక చికిత్సతో తొలగింపు




**మేడ్చల్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** మెదక్‌కు చెందిన ఐదేళ్ల చిన్నారి మూత్రనాళంలో ఏర్పడిన 10ఐ8 మిల్లీమీటర్ల పరిమాణం గల రాయిని మేడినోవా ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా తొలగించారు. కుడి నడుము నొప్పి, మూత్ర విసర్జన సమయంలో మంట, వికారం, వాంతులతో బాధపడుతున్న చిన్నారికి వైద్యులు పరీక్షలు నిర్వహించగా కుడి వైపు మూత్రనాళంలో మూత్రాశయానికి సమీపంలో రాయి ఉన్నట్లు గుర్తించారు. రాయి కారణంగా మూత్ర ప్రవాహానికి అడ్డంకి ఏర్పడి తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో కన్సల్టెంట్ మూత్ర సంబంధిత వ్యాధుల వైద్య నిపుణుడు డా. నితేష్ బత్తాల ఆధ్వర్యంలో అత్యాధునిక పద్ధతిలో స్వల్ప కోతలతో శస్త్రచికిత్స నిర్వహించారు. రాయిని పూర్తిగా తొలగించి, మూత్రనాళం సజావుగా పనిచేసేందుకు ప్రత్యేక గొట్టాన్ని అమర్చారు. చికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం మెరుగుపడటంతో ఆసుపత్రి నుంచి ఇంటికి పంపించారు. చిన్న వయసులో ఇలాంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించాలని డా. నితేష్ సూచించారు. చిన్నారి ఆరోగ్యంగా ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యులు వైద్యులకు, ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయులు సమాజ నిర్మాణానికి పునాది స్తంభాలు



**మేడ్చల్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 సంవత్సరాల ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా గుండ్లపోచంపల్లి డివిజన్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. డివిజన్ కన్వీనర్ చింతలపూడి రామారావు ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించి, విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి ఇన్‌చార్జి పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి, మేడ్చల్ రూరల్ ప్రధాన కార్యదర్శి అమరం మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా ప్రజల మధ్య సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు పునాది స్తంభాలుగా నిలుస్తున్నారని, వారి త్యాగం, అంకితభావం వల్లే భావితరాలు ఉత్తమ పౌరులుగా ఎదుగుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, అమరం సరస్వతి, డివిజన్ అధ్యక్షుడు కావేరి శ్రీధర్ ముదిరాజ్, పాక్స్ మాజీ చైర్మన్ జైతువాళ్ల కిషన్, ప్రధాన కార్యదర్శి జైతువాళ్ల కృష్ణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టికాడి నవనీత, సామాజిక మాధ్యమాల ఇన్‌చార్జి ప్రవీణ్ గౌడ్, బూత్ అధ్యక్షులు ఎస్. నవీన్, అభిలాష్, పాండు తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో ఉచిత వైద్య శిబిరం




**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 26,(ప్రజాజ్యోతి):** సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సికింద్రాబాద్, కంటోన్మెంట్ కర్ఖానాలోని ఆర్‌కే ఫౌండేషన్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం, నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ బీజేపీ స్టేట్ మెడికల్ సెల్ ఆధ్వర్యంలో డాక్టర్ రామకృష్ణ సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ. కిషన్‌రెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.అవసరంలో ఉన్న నిరుపేదలు, రోగులకు సేవలందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో ఉచిత వైద్య సలహాలు, మందులు, పండ్లు, పోషకాహార సహాయం అందించారు. అలాగే అవసరమైన వారికి డార్మిటరీ సదుపాయం, నిత్యావసర వస్తువులు, వైద్య పరికరాల సహాయం అందించే ఏర్పాట్లు చేశారు.ప్రజలకు ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు అండగా నిలవడమే సేవా సంకల్ప్ అభియాన్ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# మచ్చబొల్లారం సూర్యనగర్‌లో ఘనంగా గణేష్ లడ్డూ వేలం



**అల్వాల్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** మచ్చబొల్లారం సూర్యనగర్ కాలనీలో భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాట ఉత్కంఠభరితంగా సాగింది. భక్తులు, కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేలం పాటలో పోటాపోటీగా ధరలు పలికాయి. మొదటి లడ్డూను రూ.4,01,000లకు ప్రేమ్ కుమార్ కైవసం చేసుకోగా, రెండో లడ్డూను రూ.2,71,000లకు భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు.అనంతరం లడ్డూలను మాచర్ల శ్రీనివాస్ విజేతలకు అందజేశారు. అనంతరం నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో బీజేపీ నాయకులు కర్ణ శ్రీ, కందుకూరి ఉదయ్ ప్రకాష్, అనురాధ, దేవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు జగదీష్, నవీన్, శివకుమార్, సంతోష్, కొండలరావు, ముఖేష్, రాకేష్, ఆశిష్, అఖిల్, నితిన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి సంకేత్ తెలుగు--హిందీ పక్ష పత్రిక ప్రారంభం

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):** సమాజానికి సత్యమైన సమాచారాన్ని అందిస్తూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సాహిత్యం, సంస్కృతి, విద్య, ఆధ్యాత్మికత, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పించాలనే లక్ష్యంతో స్ఫూర్తి సంకేత్ తెలుగు--హిందీ పక్ష పత్రిక సెప్టెంబర్ 25, 2026న ఘనంగా ప్రారంభమైంది.
హైదరాబాద్‌లోని వనస్థలిపురం శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన ఈ ప్రారంభ కార్యక్రమంలో పత్రిక సంస్థాపకులు, సంపాదకులు డా. గుండాల విజయ కుమార్, మాచేటి నరసింహ రాజు, విజయ మహావాది, యుగళ మహావాది, కె. స్వామి, జె. రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థాపకులు డా. గుండాల విజయ కుమార్ మాట్లాడుతూ.. పత్రిక తొలి సంచికను భక్తి శ్రద్ధలతో శ్రీ సువర్చల ఆంజనేయ స్వామివారికి సమర్పించి, స్వామివారి ఆశీస్సులతో పత్రిక ప్రయాణాన్ని ప్రారంభించామని, తెలుగు ప్రాంతాల్లో తెలుగు-హిందీ రెండు భాషలకు సముచిత ప్రాధాన్యతనిస్తూ వెలువడుతున్న ద్విభాషా పక్ష పత్రికగా స్ఫూర్తి సంకేత్ ను తీర్చిదిద్దుతున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి 15 రోజులకు ఒకసారి వెలువడే ఈ పత్రికలో జాతీయ, రాష్ట్ర, స్థానిక వార్తలతో పాటు విద్య, సాహిత్యం, కళలు, సంస్కృతి, ఆధ్యాత్మికం, క్రీడలు, ఆరోగ్యం, మహిళా--యువజన అంశాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని స్థానిక అంశాలు, గ్రామీణ ప్రాంతాల విశేషాలు, ప్రతిభావంతుల విజయాలు, సేవా కార్యక్రమాలు, సమాజానికి ఆదర్శంగా నిలిచే వ్యక్తుల గురించి ప్రత్యేక కథనాలు ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.సత్యం- సమాజం- స్ఫూర్తి అనే భావనతో ప్రజలకు ఉపయోగపడే బాధ్యతాయుతమైన పత్రికగా స్ఫూర్తి సంకేత్ ను ముందుకు తీసుకెళ్లడమే తమ సంకల్పమని డా. గుండాల విజయ కుమార్ తెలిపారు. పత్రిక



ప్రారంభానికి సహకరించిన పాత్రికేయులు, రచయితలు, కవులు, సాహితీవేత్తలు, సామాజిక సేవకులు, శ్రేయోభిలాషులు, ప్రకటనదారులు పాఠకులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అడ్డగోలుగా నకిలీ హిజ్రాలు పుట్టుకొస్తున్నారు

బలవంతపు వసూళ్లకు పాల్పడే స్థానికేతర నకిలీ హిజ్రాలను అరికట్టాలి

నిజమైన ట్రాన్స్ జెండర్ లకు సమాజంలో చులకన భావం ఏర్పడుతుంది

సరైన హిజ్రాలు ప్రజల వద్ద బలవంతపు వసూళ్లు చేయరు

మీడియా సమావేశంలో మేడ్చల్ జిల్లా హిజ్రాల ఆవేదన




**శామీర్ పేట్, సెప్టెంబర్ 26,(ప్రజాజ్యోతి)** సమాజంలో నకిలీ స్థానికేతర హిజ్రాల దోపిడీని, వేధింపులను అరికట్టకపోవడం,నకిలీ వ్యక్తులు డబ్బుల కోసం ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం వల్ల నిజమైన ట్రాన్స్‌జెండర్ల పట్ల సమాజంలో చులకన భావం ఏర్పడుతోందనీ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హిజ్రాలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉమ్మడి శామీర్‌పేట మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో హిజ్రాలు ప్రెస్ మీట్ నిర్వహించి తాము ఎదుర్కొంటున్న సమస్యలను మీడియా దృష్టికి తీసుకువచ్చారు. సమాజంలో ఆగడాలకు పాల్పడుతున్నది స్థానికేతర హిజ్రాలేనని, నగరంలో నగరం చుట్టుపక్కల అడ్డగోలుగా నకిలీ హిజ్రాలు పుట్టుకొస్తున్నారని వివరించారు. ఎక్కువగా ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి మితిమీరిన ఆగడాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. వీరి వల్లే సమాజంలో స్థానిక హిజ్రాలకు గుర్తింపు దక్కడం లేదని ఆగ్రహం చెందారు. స్థానికేతర, నకిలీ హిజ్రాలను ముఠాలుగా తయారు చేస్తూ డబ్బుల కక్కుర్తికై చేయకూడని పనులు చేయిస్తూ హిజ్రాల మనోభావాలు దెబ్బతినేలా చేస్తున్నారని ఆవేదన చెందారు. ఇలాంటి వారిని ముఠాలో చేర్పించుకొని అడ్డగోలుగా వసూలు చేయించి కమిషన్ లతో కొందరు హిజ్రా ముఠా నాయకులు కోట్లకు పరిగెడుతున్నారని పేర్కొన్నారు. గతంలో వందల్లో ఉన్న హిజ్రాలు ప్రస్తుతం వేల సంఖ్యలో తయారయ్యారని, వీరికి ఆశ్రయం కల్పిస్తున్న వారిపై, ముఠాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కోరారు. శుభకార్యాల సీజన్ లో మాత్రమే వచ్చి వెళ్లే స్థానికేతర హిజ్రాల వల్ల స్థానిక హిజ్రాలు మనుగడకు ముప్పు వాటితోందని పేర్కొన్నారు. నిజమైన స్థానిక హిజ్రాల కడుపు కొట్టొద్దని ఆవేదన చెందారు. ప్రెస్ మీట్ లో హిజ్రాలు సూరారం మహాలక్ష్మి, కుత్బుల్లాపూర్ భాగ్యశ్రీ యాదవ్, హైటెక్ సిటీ సెల్వి, మూడుచింతలపల్లి సంధ్య, శామీర్‌పేట సాయి సిరి, సూరారం అంజలి, కోమలి, లావణ్య, మేడ్చల్ నవ్య పాల్గొన్నారు.

# దొరల గుండెల్లో వణుకు పుట్టించిన వీరనారి.. చాకలి ఐలమ్మ!

రజాకార్లు.. భూస్వాముల దౌర్జన్యాలకు ఎదురొడ్డి లినిలిచిన ధీరవనిత

ఆందోజు రవీంద్రచారి, ముత్యాల యాదిరెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్టు, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** భూస్వాముల దౌర్జన్యాలకు,రజాకార్ల అరాచకాలకు ఎదురు నిలిచి పేదల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. ఆమె పేరు వింటేనే దొరల గుండెల్లో వణుకు పుట్టేదని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శనివారం సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల సమితి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్-2లోని సీపీఐ కార్యాలయంలో నివాళి కార్యక్రమం నిర్వహించారు. మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆందోజు రవీంద్రచారి,ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ పేరు చెరగని ముద్ర వేసిందన్నారు. భూస్వాముల పెత్తనాన్ని ధిక్కరించి, పేదల భూమి--పంటపై హక్కు కోసం ఆమె చూపిన ధైర్యం, తెగువ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.ఐలమ్మ కౌలుకు సాగు చేస్తున్న భూమిలో పండిన పంటను స్వాధీనం చేసుకునేందుకు దేశ్‌ముఖ్ వందలాది మందిని పంపినప్పటికీ, ఆమె ఏమాత్రం



వెనక్కి తగ్గకుండా వారిని ధైర్యంగా ఎదుర్కొందని తెలిపారు. తనపై ఎన్ని ఒత్తిళ్లు, దాడులు జరిగినా పోరాట మార్గాన్ని వీడకుండా నిలబడిన ఐలమ్మ ధైర్యసాహసాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.రజాకార్ల అండతో భూస్వాములు ఐలమ్మ కుటుంబాన్ని అనేక విధాలుగా వేధించారని, ఆమె ఇంటిని తగులబెట్టి, పంటను దోచుకున్నారని వారు వివరించారు. కుటుంబంపై తీవ్ర దాడులు జరిగినా ఐలమ్మ మాత్రం ఎర్రజెండాను వీడకుండా పోరాట స్ఫూర్తిని కొనసాగించిందన్నారు.పాలకుర్తి, జనగామ, ఉమ్మడి వరంగల్ ప్రాంతాల్లో రజాకార్లు, దేశ్‌ముఖ్‌లు, విసునూరు రామచంద్రారెడ్డి వంటి భూస్వామ్య శక్తుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటాన్ని నేటి తరాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడే స్ఫూర్తి ఐలమ్మ జీవితం నుంచి నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, అబ్దుల్లాపూర్‌మెట్ మండల సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహ, మండల కార్యవర్గ సభ్యులు మాధవరెడ్డి, కాటి అరుణ, వట్టి నవనీత, పేరాల గోపి, వినోద్ నాయక్, సుజాత, ఆవుల యాదగిరి, దుపం నిరంజన్, గణేష్, శోభన్, అలివేల, శంకర్ నాయక్, సరిలాల్, ఈశ్వరయ్య, మధు,నన్నేసాబ్, సాయిలు, రవి, బిచ్చు నాయక్, వెంకట్ నాయక్, రాములు, కావేరి, సంధ్య, ప్రవీణ్, సుధాకర్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై దాడులను ఏమాత్రం ఉపేక్షించేది లేదు

విధుల్లో ఉన్న సిబ్బందిపై దాడికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**పరిగి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** వినాయక నిమజ్జనం సందర్భంగా పరిగి పట్టణంలో జరిగిన ఘర్షణను అదుపు చేసేందుకు వెళ్లిన కానిస్టేబుల్‌పై కత్తితో దాడి చేసిన ఘటనను వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తీవ్రంగా పరిగణించారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
శుక్రవారం అర్ధరాత్రి అనంతరం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో పరిగి పట్టణంలో రెండు వర్గాల మధ్య గొడవ జరిగింది. సమాచారం అందుకున్న పరిగి పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ నర్సింలు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో గొడవలో పాల్గొన్న తరుణ్ అనే వ్యక్తి కత్తితో కానిస్టేబుల్ నర్సింలుపై దాడి చేయడంతో కడుపులో తీవ్ర గాయమైంది. వెంటనే పరిగి ఎస్ఐ, సీఐ, డీఎస్పీ స్పందించి గాయపడిన కానిస్టేబుల్‌ను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి కాంటినెంట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం కానిస్టేబుల్ నర్సింలు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఘటన విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా హైదరాబాద్‌కు చేరుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ నర్సింలును పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులతో మాట్లాడి మెరుగైన





వైద్యం అందించాలని సూచించారు.ఈ ఘటనపై పరిగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించి, నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునేలా దర్యాప్తును వేగవంతం చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

**కఠిన చర్యలు తప్పవు: ఎస్పీ హెచ్చరిక**

విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడి చేయడం, బెదిరించడం లేదా విధులకు ఆటంకం కలిగించడం ఎంతమాత్రం సహించేది లేదని ఎస్పీ స్నేహ మెహ్రా హెచ్చరించారు. పోలీసులపై దాడులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే నిబంధనల ప్రకారం రౌడీషీట్ తెరవడానికి కూడా చర్యలు చేపడతామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా గొడవలకు పాల్పడటం, ఆయుధాలతో తిరగడం, పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం, సిబ్బందిపై దాడి చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్పీ స్పష్టం చేశారు.

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



**మేడ్చల్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా మేడ్చల్‌లోని గ్రంథాలయం వద్ద ఆమె విగ్రహానికి కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ శనివారం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ సేవలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మణికంఠ గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ రజక సంఘం అధ్యక్షుడు పంచగారి శ్రీనివాస్, విష్ణుచారి, సంజీవరావు, యాదగిరి, రాందాస్, సూర్యం, మల్లేష్, మోనార్క్, శైలేందర్, నర్సింగ్, ప్రవీణ్, భాస్కర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో యువకుడు అదృశ్యం

ఆచూకీ కోసం పోలీసుల గాలింపు



**చేవెళ్ల, సెప్టెంబరు 26 (ప్రజా జ్యోతి):** ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామానికి చెందిన ఎర్రవల్లి రవి కుమార్ (28) అదృశ్యమయ్యాడు. అతని ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. సెప్టెంబరు 25న ఉదయం 9 గంటలకు గ్రామంలోకి వెళ్లి వస్తానని భార్యకు చెప్పి రవి కుమార్ ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో గాలించారు. రవి కుమార్ తన స్నేహితుడు నరేందర్‌తో కలిసి బస్సులో చేవెళ్లకు వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం సోదరి అర్చన ఇంటికి వెళ్లినట్లు గుర్తించారు. అక్కడి నుంచి అతని ఆచూకీ తెలియరాలేదు. పనిచేస్తున్న వెల్‌స్పన్ కంపెనీలోనూ విధులకు హాజరు కాలేదని తెలిపారు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో సెప్టెంబరు 26న చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చేపట్టారు.గుర్తులు: ఎత్తు సుమారు 5.5 అడుగులు, గోధుమ వర్ణం. తెలుగు, హిందీ మాట్లాడగలడు. అదృశ్యమైన సమయంలో బూడిద రంగు షర్టు, నలుపు రంగు ప్యాంటు ధరించాడు. రవి కుమార్ ఆచూకీ తెలిసిన వారు వెంటనే చేవెళ్ల పోలీసులకు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరారు.

# సీఎస్ఐఆర్-సీసీఎంబీ ఓపెన్ డే లో పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు






**ఉప్పల్,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:** సీఎస్ఐఆర్-సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీయంబి ) నిర్వహించిన ఓపెన్ డే కార్యక్రమం సందర్భంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి.ఎస్సి వృక్ష, జంతు శాస్త్రాల ద్వితీయ తృతీయ సంవత్సరం విద్యార్థులు సీసీఎంబీని సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సీసీఎంబీలోని వివిధ అత్యాధునిక పరిశోధనా ప్రయోగశాలలను సందర్శించి, అక్కడ జరుగుతున్న జీవశాస్త్ర పరిశోధనలను ప్రత్యక్షంగా పరిశీలించారు.బ్రెస్ట్ కాన్సర్, ఎలుకలలో ప్రత్యుత్పత్తి, జీవ వైవిధ్య సంరక్షణ వంటి వివిధ విభాగాల శాస్త్రవేత్తలతో పరస్పర చర్చలు జరుపుతూ ఆధునిక జీవశాస్త్ర పరిశోధన పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన అవకాశాల గురించి విలువైన అవగాహన పొందారు. కణ అణు జీవ శాస్త్రాలలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలు పరిశోధనలపై విద్యార్థులు విశేష ఆసక్తి కనబరిచారు ఈ విద్యా పర్యటన కు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయకుమార్ ప్రారంభించగా వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. ఆర్.చంద్రసాగర్ సమన్వయ కర్తగా వ్యవహరించారు.జంతు శాస్త్రం విభాగం నుండి సిహెచ్ అంజయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కణ అణు జీవ శాస్త్రాల పరిశోధన లపై అవగాహన పెంపొందించు కుని ఈ పర్యటనను విజయవంతం చేసారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు

దున్నేవాడిదే భూమి అని నినదించిన వీరనారి

దొరల గుండెల్లో నిప్పు రాజేసిన ఉద్యమ కారిణి !

ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు శ్రీనివాస్

కార్యదర్శి తిమ్మపల్లి శ్రీనివాస్



**తాండూరు సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద 131వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ పెద్దలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిమ్మపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిలబడి భూమి కోసం భుక్తి కోసం ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారీ చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిందన్నారు. దొరల భూస్వామ్య వ్యవస్థ, నిజాం నిరంకుశ పాలన, వెట్టి చాకిరీ నుంచి విముక్తులను చేయడమే ఆమె అసలైన శత్రువులు అన్నారు. వాటిని ఎదిరించి బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు నాగప్ప, మోహన్,సుదర్శన్,రజక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, పట్టణ అధ్యక్షుడు రాజు, పెంటప్ప శాంతు స్థానిక రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయం

ఘనంగా చాకలి ఐలమ్మ 131 వ జయంతి
మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలి.
గ్రామ సర్పంచ్ పట్లోళ్ల హేమలత లాల్ రెడ్డి




**తాండూరు,పెద్దేముల్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :-** తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి దా యకమైన వీరవనిత చాకలి ఐలమ్మ అని గాజీపూర్ గ్రామ సర్పంచ్ హేమలత లాల్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం రోజు గ్రామం పంచాయతీ కార్యాలయం వద్ద చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలను రజక సంఘం నాయకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పేర్కొన్నారు. నాటి దొరలను ఎదిరించి పోరాటం చేసిన మహనీయురాలు అన్నారు. సాయుధ రైతంగం కోసం పోరాడిన విధానం నేటి తరానికి ఆదర్శం అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నసీర్, సీనియర్ నేత లాల్ రెడ్డి,రజక సంఘం సభ్యులు వెంకటప్ప, అనిల్ కుమార్, నర్సింలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నసీర్ మాట్లాడుతూ.... నాడు భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటం తరతరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. భూస్వామ్యం వ్యవస్థ ఎదురొడ్డి తన హక్కుల కోసం ఆమె చేసిన ధైర్యం తెగువ వేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావడానికి తమ హక్కుల సాధనకు ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు ఫ్లూ పట్ల అప్రమత్తత అవసరం

లక్షణాలను ముందుగానే గుర్తించడం, సకాలంలో వైద్య సేవలు పొందడం, టీకాతో తల్లి--శిశువుకు రక్షణ

**నాగారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** ఫ్లూ లేదా ఇన్ఫ్లూయెంజా సాధారణంగా కొంతకాలం ఉండే శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్ అయినప్పటికీ, గర్భధారణ సమయంలో దీనిపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సీనియర్ ప్రసూతి మరియు స్త్రీరోగ వైద్య నిపుణురాలు, ల్యాపరోస్కోపిక్ సర్జన్ డా. దీప్తి దండమూడి సూచించారు. గర్భధారణ సమయంలో మహిళ రోగనిరోధక వ్యవస్థతో పాటు గుండె, శ్వాసకోశ వ్యవస్థల్లో సహజమైన మార్పులు చోటుచేసుకోవడం వల్ల ఇన్ఫ్లూయెంజా వల్ల కలిగే సమస్యలకు కొంత ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు, అలసట, చలి వంటి లక్షణాలు ఫ్లూ సమయంలో కనిపించవచ్చని పేర్కొన్నారు. గర్భిణీకి ఇటువంటి లక్షణాలు తీవ్రంగా ఉన్నా లేదా క్రమంగా పెరుగుతున్నా ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.

**ప్రమాద సూచనలను నిర్లక్ష్యం చేయకూడదు**

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తల తిరగడం, స్పృహ కోల్పోవడం లేదా అయోమయం, అధికంగా లేదా నిరంతరంగా జ్వరం ఉండటం, ఛాతిలో నొప్పి, తీవ్రమైన బలహీనత, శరీరంలో నీరు తగ్గిన లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలని డా. దీప్తి దండమూడి సూచించారు. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా ఛాతిలో నొప్పిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు.

**తగిన విశ్రాంతి.. సమృద్ధిగా ద్రవాలు**

స్వల్ప స్థాయిలో అనారోగ్యంతో ఉన్న గర్భిణీలు తగినంత విశ్రాంతి, నిద్ర తీసుకోవడం ముఖ్యమని చెప్పారు. నీరు, ఇతర స్వచ్ఛమైన ద్రవాలు, వెచ్చని ద్రవ పదార్థాలు తీసుకోవడం ద్వారా శరీరంలో నీటి సమతుల్యతను కాపాడుకోవచ్చని తెలిపారు. అయితే లక్షణాలు తీవ్రమవుతున్నప్పుడు కేవలం ఇంటి వద్దే చికిత్స చేసుకోకుండా తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలని సూచించారు.

**వైద్యుల సలహా లేకుండా మందులు వాడొద్దు**

గర్భధారణ సమయంలో మందులను స్వయంగా తీసుకోవడం ప్రమాదకరమయ్యే అవకాశం ఉందని డా. దీప్తి దండమూడి హెచ్చరించారు. సాధారణంగా అందుబాటులో ఉండే కొన్ని మందులు గర్భిణీలకు తగినవి కాకపోవచ్చని, ప్రతి మహిళకు అవసరమైన చికిత్స ఆమె ఆరోగ్య పరిస్థితి, లక్షణాల తీవ్రతను బట్టి మారుతుందని తెలిపారు. ఫ్లూ అనుమానం ఉన్నప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని, అవసరమైన సందర్భాల్లో వైరస్ నిరోధక మందులను ప్రారంభ దశలోనే తీసుకోవడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని వివరించారు.

**గర్భధారణలో ఫ్లూ టీకా రక్షణగా**

గర్భిణీలకు ఇన్ఫ్లూయెంజా నుంచి రక్షణ కల్పించడంలో టీకా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. గర్భధారణ సమయంలో ఉపయోగించే ఇనాక్టివేటెడ్ ఫ్లూ టీకాను గర్భధారణలోని ఏ దశలోనైనా ఇవ్వవచ్చని పేర్కొన్నారు. టీకా తల్లిని ఫ్లూ వల్ల కలిగే సమస్యల నుంచి రక్షించడమే కాకుండా, తల్లి శరీరంలో ఏర్పడే ప్రతిరక్షకాలు శిశువుకు చేరి పుట్టిన తర్వాత ప్రారంభ నెలల్లో కొంత రక్షణ కల్పించడంలో సహాయపడతాయని వివరించారు.గర్భధారణ కారణంగా ఫ్లూ టీకాను దూరం చేసుకోవడం కాకుండా, తగిన టీకా గురించి ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

**లక్షణాలు తీవ్రమయ్యే వరకు వేచి చూడొద్దు**



గర్భధారణ సమయంలో ఫ్లూ వచ్చినంత మాత్రాన తల్లి లేదా శిశువుకు తప్పనిసరిగా సమస్యలు వస్తాయని భావించాల్సిన అవసరం లేదని డా. దీప్తి దండమూడి తెలిపారు. అయితే గర్భధారణ సమయంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని చెప్పారు.ఫ్లూ లక్షణాలను ముందుగానే గుర్తించడం, తగినంత ద్రవాలు తీసుకోవడం, వైద్యుల సలహా లేకుండా మందులు వాడకపోవడం, వైద్యుల సూచనలను పాటించడం, ప్రమాద సూచనలు కనిపించిన వెంటనే వైద్య సహాయం పొందడం ద్వారా గర్భిణీ మరియు శిశువు ఆరోగ్యాన్ని మరింత సురక్షితంగా కాపాడుకోవచ్చని తెలిపారు.

డా. దీప్తి దండమూడిసీనియర్ ప్రసూతి మరియు స్త్రీరోగ వైద్య నిపుణురాలు
ల్యాపరోస్కోపిక్ సర్జన్

# నేడు విద్యుత్ ఉండనీ ప్రాంతాలు



**ధారూర్, సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి):** ధారూర్, మున్నూరు సోమారం సబ్ స్టేషన్ లలో 33 కేవీ విద్యుత్ లైన్ లో మరమ్మతుల భాగంగా విద్యుత్ ను నిలిపివేయనున్నాని ఏఈ వేణుగోపాల్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 02:30 గంటల వరకు ఈ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఐనాన్ చర్చ్ 5వ వార్షిక మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ బంజారా ఫంక్షన్ హాల్‌లో ఘనంగా పాస్టర్స్ & లీడర్స్ కాన్ఫరెన్స్



**ఉప్పల్,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి :** కుషాయిగూడలోని బంజారా ఫంక్షన్ హాల్‌లో ఐనాన్ చర్చ్ మౌలాలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5వ వార్షిక మహోత్సవం – "కృపా సువార్త సభలు" కార్యక్రమం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా నిర్వహించిన పాస్టర్స్ & లీడర్స్ కాన్ఫరెన్స్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు, నాయకులను ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రార్థనలు, ఆధ్యాత్మిక సందేశాలు, సువార్త బోధనలు నిర్వహించారు. "అండ్ ఫ్రమ్ హిస్ ఫుల్నెస్ వీ హావ్ అల్ రిసీవ్డ్ ,గ్రేస్ ఉపన్ గ్రేస్"జాన్ 1:16 అనే వాక్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ కృపా సువార్త సభలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, సమాజంలో శాంతి, ప్రేమ, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించడం లో ఆధ్యాత్మిక సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. ప్రజలందరూ పరస్పర గౌరవం, మానవతా విలువలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఐనాన్ చర్చ్ 5వ వార్షిక మహోత్సవం విజయవంతంగా కొనసాగాలని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# : శతమానం భవతి నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



**నందిగామ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** నందిగామ మండల కేంద్రానికి చెందిన చిన్న గల్ల కవిత వెంకటేష్ దంపతుల ఇంట్లో ఆనందం వెల్లివిరిసింది. వారి గారాల పట్టి చిన్నల్లుడు ఆనంద్ కుమార్ జీవితంలో కొత్త అధ్యాయం మొదలైంది తల్లిదండ్రులు ఎంతో అల్లారు ముద్దుగా పెంచిన బిడ్డ ఇప్పుడు ఒక కొత్త జీవితంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా వేదిక అంతా పువ్వులతో బంధుమిత్రులతో నవ్వులతో కళకళలాడింది ఈ శుభ వేళకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి స్వయంగా వచ్చి ఆశీర్వదించడం ఆ కుటుంబానికి ఎంతో గౌరవాన్ని తెచ్చింది పెద్దలు ఆశీర్వాదిస్తేనే ఆ బంధం 10 కాలాలపాటు నిలుస్తుందని సంస్కృతి చెప్తుంది ఈ సందర్భంగా పాస్టర్ సల్మాన్ రాజు మాట్లాడుతూ దేవుని వాక్యంతో నూతన జంటను దీవించారు ఏసుప్రభుకు కృప దేవుని ఆశీర్వాదం జీవితకాలం ఉండాలని అని ఇరువురు చేసిన ప్రార్థన అక్కడున్న ప్రతి ఒక్కరిని హృదయాన్ని తాకింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంకాయల రామ్ రెడ్డి రామన్న జిల్లెల్ల బాల్రెడ్డి తప్పుడు కృష్ణ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# 25 ఏళ్ల ప్రజాజీవితం.. సేవకు స్ఫూర్తి!

మోదీ ప్రజాసేవకు గుర్తుగా రక్తదాన శిబిరం
చేవెళ్లలో 30 మంది యువకుల స్వచ్ఛంద రక్తదానం






**చేవెళ్ల, సెప్టెంబరు 26(ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాజీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా చేవెళ్లలో బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కేసారం రోడ్డులోని ఏజీఎస్ కన్వెన్షన్‌లో శనివారం నిర్వహించారు. రక్తదాన శిబిర కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, కంజర్ల ప్రకాష్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో వివిధ గ్రామాలకు చెందిన 30 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ.. మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం దేశ యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజాసేవకు అంకితమైన ఆయన ప్రస్థానాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవొచ్చని, ఒక్కరి రక్తదానం మరొకరి ప్రాణాన్ని నిలబెట్టే మహత్తర సేవ అని పేర్కొన్నారు. యువత సేవా కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**అంగన్వాడీ సేవలకు.. సన్మానం**

చిన్నారుల సంరక్షణ, పోషణ, అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న అంగన్వాడీ సిబ్బందికి మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, 12వ వార్డు కౌన్సిలర్ మనీషా అనంతరెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, డాక్టర్ విహార రెడ్డితో పాటు బీజేపీ నాయకులు సన్మానం చేశారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో 'సేవా సంకల్ప్ అభియాన్‌'లో భాగంగా మూడు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లు, సిబ్బందిని సత్కరించి వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చేవెళ్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. వైభవ్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అభినయ్ గౌడ్, కౌన్సిలర్ మనీషా అనంతరెడ్డి, పేట్ల దయాకర్, సేవా సంకల్ప్ అభియాన్ చేవెళ్ల అసెంబ్లీ బీజేవైఎం ఇన్‌చార్జి షాపురం శ్రీకాంత్, బీజేపీ నాయకులు ఆంజనేయులు గౌడ్, శర్వలింగం, సామ మాణిక్య రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ రెడ్డి, బురాన్ విఠలయ్య, ఇంద్రసేనారెడ్డి, వెంకట్ రాంరెడ్డి, సత్యనారాయణ, అశోక్ విఠల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, నాగరాజు, వడ్డే గణేష్ కక్కెముల మహేందర్, కృష్ణ, వర్షిత్ అభిలాష్, ధనుష్ రెడ్డి, సందీప్ గౌడ్ శేరి హరివర్ధన్ రెడ్డి శేరి బాల్రెడ్డి, చందు, నక్కలపల్లి రాకేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి

మున్సిపల్ అధికారులకు సూచించిన చైర్మన్ జా. రవి



**శమీర్ పేట్, సెప్టెంబర్ 26,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో జరిగే సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు అన్ని వార్డుల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జా. రవి మున్సిపల్ అధికారులకు సూచించారు. శనివారం మున్సిపల్ చైర్మన్ జా. రవి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో, నిమజ్జనం చేసే స్థలాలు చదును చేసి, లైటింగ్, ఆలయాల పరిసరాల్లో ప్రత్యేక విద్యుత్, ఇతర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. దసరా ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పండుగల సందర్భంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకట గోపాల్, వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు ర్యాకల నీరజ్ గౌడ్, ముద్దం పాపిరెడ్డి, గిరిపల్లి రమేష్, మెరుపాటి గోవర్ధన్ రెడ్డి, పెద్దిరెడ్డి శ్రీలత, ఆది అజయ్ కుమార్, కొంపల్లి మాధవి, దోసకాయల లత, మెడబోయిన మౌనిక,కొల్లాన్ రాజు, గిరిపల్లి జ్యోతి, వంగ ప్రియాంక ,మూడవత్ నవీన్, గొంది శ్రావణి, ఇర్రి స్వప్న, బొమ్మలపల్లి మల్లేష్, ఆర్వో హర్షద్, ఆర్ఐలు రాజేశ్వర్ రెడ్డి, గౌతమి, డీఈ స్ఫూర్తి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్ సింగ్, ఏటీపీవో సుభాష్ తదితర మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి ఆదాయం సమకూరేలా చర్యలు

21 దుకాణాలకు బహిరంగ వేలం ప్రక్రియ పూర్తి
త్వరలో 56దుకాణాలకు కొత్తగా బహిరంగ వేలం వేస్తాం
మున్సిపాలిటీ కమిషనర్ ఆర్. వెంకట గోపాల్



**శమీర్ పేట్, సెప్టెంబర్ 26,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని దుకాణాల సముదాయాలకు బహిరంగ వేలం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపాలిటీ చైర్మన్ జా. రవి, కమిషనర్ ఆర్. వెంకట గోపాల్ తెలిపారు. శనివారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ దుకాణాల సముదాయానికి బహిరంగ వేలం నిర్వహించారు. మొత్తం 77 దుకాణాలకు బహిరంగ వేలం నిర్వహించగా, 21 దుకాణాలకు సంబంధించి దరఖాస్తులు, డీడీలు సమర్పించిన అభ్యర్థుల వేలం ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మిగిలిన 56 దుకాణాలకు కొత్తగా వేలం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు వేలం ప్రకటనలో పేర్కొన్న నిబంధనలు, షరతులకు అనుగుణంగా దరఖాస్తులు సమర్పించి వేలం ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు ర్యాకల నీరజ్ గౌడ్, గిరిపల్లి రమేష్, దోసకాయల లత, పెద్దిరెడ్డి శ్రీలత,కొల్లాన్ రాజు, గిరిపల్లి జ్యోతి, మూడవత్ నవీన్, బొమ్మలపల్లి మల్లేష్ యాదవ్,మెరుపాటి గోవర్ధన్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ అర్షద్ అహ్మద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు తప్పనిసరి రైతు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలి

రైతులు పండించిన పంటను ఆన్‌లైన్ పంట నమోదు పూర్తి చేసుకోవాలి

శంషాబాద్ మండల వ్యవసాయ అధికారి శ్వేత

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** ప్రతి రైతు తప్పనిసరి రైతు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని శంషాబాద్ మండల వ్యవసాయ అధికారి శ్వేత తెలిపారు.

రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) ఒక రైతు, ఒక గురింపు, సమగ్ర సేవలు రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) ఎక్కడ ఉపయోగపడుతుంది?

వరి, పత్తి, మొక్కజొన్న, కంది వంటి పంటల కొనుగోళ్లకు, ఎఫ్.ఎఫ్.ఎస (ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాప్) ద్వారా ఎరువుల కొనుగోళ్లకు, బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, మరియు ముఖ్యంగా పీఎం కిసాన్ పథకము తదుపరి విడుదల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు, సబ్సిడీలు, వ్యవసాయ సంబంధిత సేవలకు, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు వివరించారు.

**శంషాబాద్ మండలంలో రిజిస్ట్రేషన్ ప్రత్యేక క్యాంపెయిన్లు**

ఈ సెప్టెంబర్ 22 నుండి 30 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో రైతు రిజిస్ట్రేషన్ ప్రత్యేక క్యాంపెయిన్లు నిర్వహించబడుతున్నాయి.

**ఎక్కడ నమోదు చేసుకోవాలి**

మీ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ.ఈ.ఓ) వద్ద లేదా మీ సేవా కేంద్రంలో రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

**రిజిస్ట్రేషన్ కు అవసరమైన పత్రాలు**



ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్,
ఆధార్‌కు లింక్ ఉన్న మొబైల్ నంబర్.

రైతు రిజిస్ట్రేషన్ ఇప్పటి వరకు శంషాబాద్ మండలంలో మొత్తం పట్టాదారు బుక్స్ కల్గిఉన్న రైతులు 14709 ఉండగా , 7575 రైతులు మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ అంటే 51 శాతం నమోదు చేసుకున్నారు ఇంకా 7134 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉన్నది అని తెలియజేశారు. అలాగే ఆన్‌లైన్ పంట నమోదు (డిజిటల్ క్రాప్ సర్వే) పూర్తి చేసుకోవాలని కోరారు. మండలంలోని 28 రెవెన్యూ గ్రామాలలో ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు/ సిబ్బంది ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి ఆన్లైన్‌లో నమోదు చేస్తున్నారని, ఈ పంటల నమోదు ఆధారంగానే ప్రభుత్వం పంటల ఉత్పత్తులను (పత్తి, మొక్కజొన్న, కందులు, వడ్లు, ఇతర పంటలు) కొనుగోలు చేయడం జరుగుతుంది. రైతులందరూ పంట నమోదు వాలంటీర్లు/ సిబ్బంది గ్రామంలో వచ్చినప్పుడు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి, సరైన పంట వివరాలను తెలియజేసి పంట నమోదు చేయించుకోవాలని శంషాబాద్ మండలం వ్యవసాయ అధికారులు శ్వేత కోరారు.



# డ్రగ్స్ ఉచ్చులో పడి.. జీవితాలు నాశనం చేసుకోవద్దు

యువత అప్రమత్తంగా ఉండాలి..

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

రియా స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ డా. ఎస్. చంద్రమౌళి




**చేవెళ్ల, సెప్టెంబరు 26 (ప్రజా జ్యోతి):** సరదా పేరుతో మొదలయ్యే డ్రగ్స్ అలవాటు జీవితాలను చీకట్లోకి నెట్టేస్తుందని రియా స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ డా. ఎస్. చంద్రమౌళి హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాల వ్యసనానికి దూరంగా ఉండాలని సూచించారు. శనివారం కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న పొరపాటు, సరదా పేరుతో డ్రగ్స్‌కు బానిసై విలువైన జీవితాన్ని, ఆరోగ్యాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం విద్యార్థుల చదువు, భవిష్యత్తుతో పాటు కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన వారిని గుర్తించిన వెంటనే కుటుంబ సభ్యులు, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. బాధితులను వ్యసనం నుంచి బయటపడేయడంలో విద్యార్థులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మారెడ్డి, హబీబ్, వసుధరాణి, సయ్యద్ షాజీయా, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భూమికోసం,భుక్తికోసం, చాకలి ఐలమ్మ పోరాటం

తెలంగాణ పోరాటానికి ఆమెనే స్ఫూర్తి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

చాకలి ఐలమ్మ గ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** భూమికోసం.. భక్తి కోసం.. నిజాయితీగా పోరాడి సమ సమాజ నిర్మాణానికి తన వంతు సహకారం అందించిన మహోన్నత మహిళా శక్తి చాకలి ఐలమ్మ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కొనియాడారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐలమ్మ ఒక కుటుంబానికో, ఒక రాష్ట్రానికో పరిమితమైన వ్యక్తి కాదని దేశానికే ఆదర్శంగా నిలిచిన మహోన్నత శక్తి అని అన్నారు. రామచంద్ర రెడ్డి వంటి భూస్వాముల దోపిడీని ఎదుర్కొనేందుకు సాయుధ పోరాటంతో ముందుకు సాగిన ఆమె రైతులకు దోపిడీదారుల నుంచి విముక్తి కల్పించారని అన్నారు. తెలంగాణ తొలి, మల్లీ దశ పోరాటాలకు ఐలమ్మ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆమె ఆశయాలను, పూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్,కొత్వాల్ గూడ అధ్యక్షుడు బొబ్బిలి శేఖర్, శంషాబాద్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్,నాయకులు గణేష్ గుప్త, రాచమల్ల సిద్దేశ్వర్, సంజయ్ యాదవ్,గణదీర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకటేష్, ప్రభాకర్, సతీష్ రెడ్డి, బండి రమేష్,నాగేష్ యాదవ్,బొబ్బిలి కృష్ణ, మహేష్, సాయి, పృథ్వి గౌడ్, టిడిపి జంగయ్య,శ్రీనివాస్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సామాజిక చైతన్యానికి ప్రతీక ఐలమ్మ పోరాట పంథా

ఐలమ్మ పోరాట స్ఫూర్తి భావితరాలకు స్ఫూర్తిదాయకం

ఘనంగా ధీరవనిత, వీరవనిత ఐలమ్మ జయంతి



**యాచారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** దీరవనిత వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట పంథా సామాజిక చైతన్యానికి నిలువెత్తు నిదర్శనమని నాయకులు చెప్పారు. చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో రజక నాయకుల ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన బహుజనుల్లో చైతన్యం నింపడంలో ఐలమ్మ పోరాట పటిమ భావితరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రజాకార్లు, విసునూరు దేశ్‌ముఖ్ లాంటి భూస్వాముల దౌర్జన్యాలను, వెట్టిచాకిరిని ఎదిరించి నిలిచిన ధీశాలి, ధైర్యశాలి ఐలమ్మ అని కొనియాడారు. దీరోచిత వీరోచిత ప్రతిఘటన పోరాటాలు పీడిత తాడిత ప్రజలకు స్ఫూర్తినిచ్చిందని చెప్పారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆమెను కొనియాడతారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మస్కు అనిత శరణం, వార్డు సభ్యులు పాష, వెంకట్ రెడ్డి, సిపిఎం గ్రామ కార్యదర్శి తెల్లమల్ల యాదగిరి, రజక నాయకులు దశరథ, భీముడు, యాదయ్య, అబ్బయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో అక్షరమాల పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

తలకొండపల్లి ఏపీఎం రామస్వామి



**తలకొండపల్లి,సెప్టెంబర్26 (ప్రజాజోతి):** తలకొండపల్లి మండలంలో ఆదివారం (నేడు) చదువు రాని నిరక్షరాస్యులైన మహిళా సంఘ సభ్యులకు అక్షరమాల పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏపీఎం రామస్వామి తెలిపారు.మహిళా సంఘాల్లోని నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అక్షరమాల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని ఆయన పేర్కొన్నారు.మండల వ్యాప్తంగా మొత్తం 37 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని,ప్రతి గ్రామంలో పరీక్షా కేంద్రాన్ని సిద్ధం చేశామని తెలిపారు.ఈ పరీక్షల కోసం మండలంలోని 2440 మంది నిరక్షరాస్య మహిళా లబ్ధిదారులకుసంబంధించిన ప్రశ్నా పత్రాలు,జవాబు పత్రాలు,పెన్నులను సిద్ధం చేశామన్నారు.వాటిని ఇప్పటికే గ్రామాల వారీగా వివోఏ లకు అందజేయడం జరిగిందని,వారు ఆయా గ్రామాల్లో పంపిణీ చేస్తారని చెప్పారు.ఈ పరీక్షలకు ఆయా గ్రామాల సర్పంచులు తప్పనిసరిగా హాజరై వారి సమక్షంలో పరీక్షలు జరిగేలా చూడాలని కోరారు.సర్పంచులతో పాటు గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు,వివోలు కూడా పాల్గొని మహిళలను ప్రోత్సహించాలని సూచించారు.అక్షరమాల ద్వారా చదవడం,రాయడం నేర్చుకున్న మహిళలకు ఇది ఒక పరీక్ష మాత్రమే కాదు,తృవిశ్వాసాన్ని పెంచే వేదిక అని అన్నారు.నిరక్షరాస్యులైన మహిళలందరూ ఎలాంటి భయం లేకుండా పరీక్షకు హాజరు కావాలని ఏపీఎం రామస్వామి పిలుపునిచ్చారు.ఈ పరీక్ష కేంద్రాలను కలెక్టర్,డీఈవో,డిఆర్డిఓ,డిడిలు పర్యవేక్షణ చేస్తారని ఆయన తెలిపారు.అక్షరమాలతో ప్రతి మహిళ అక్షరాస్యురాలు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ అవకాశాన్ని మహిళా సంఘ సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భగ్గుమన్న భూ వివాదం .. ఇద్దరిపై దాడి

కర్రలు, రాయితో దాడి చేసినట్లు ఫిర్యాదు.. నలుగురిపై కేసు నమోదు

**షాబాద్, సెప్టెంబర్ 26:** షాబాద్ గ్రామ శివారులోని నాగర్‌కుంట రోడ్ సమీపంలో భూ వివాదం నేపథ్యంలో ఘర్షణ చోటుచేసుకుంది. సెప్టెంబర్ 25న రాత్రి సుమారు 8 గంటల సమయంలో భూమి వద్ద జరిగిన ఈ ఘటనలో తోంట వెంకటేష్ (42), అతని బావమరిది తోంట చిన్న రాములుపై కర్రలు, రాయితో దాడి చేసి గాయపరిచినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది.ఫిర్యాదు ప్రకారం.. భూమికి సంబంధించిన గత వివాదాల నేపథ్యంలోనే ఈ గొడవ జరిగినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో వెంకటేష్ ఎడమ చేతికి, చిన్న రాములు ఎడమ కంటి సమీపంలో గాయాలయ్యాయి. దీంతో వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.బాధితుల ఫిర్యాదు మేరకు తోంట నర్సింహులు, తోంట పెద్ద రాములు, తోంట అభిషేక్, తోంట అఖిల్‌లను నిందితులుగా పేర్కొంటూ షాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఘటనకు సంబంధించిన పరిస్థితులు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర ఆధారాలను పరిశీలిస్తూ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎలిమినేటి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)** జిహెచ్ఎంసి 53,56 డివిజన్ ల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి శనివారం కేంద్ర మంత్రి గంగపురం కిషన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా పలు అంశాలపై వారు ఇరువురు చర్చించుకోవడం జరిగింది.

# అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ



**యాచారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కలెక్టరేట్లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్ని నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి, బిసి కులసంఘాల రాష్ట్ర నాయకులు గొరిగే మల్లేష్ యాదవ్, వడ్డెర కుల సంఘ రాష్ట్ర నాయకులు, టీపీసీసీ ఓబిసి డిపార్ట్మెంట్ రాష్ట్ర నాయకులు వరికుప్పల సుధాకర్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారంతా మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. భూముల హక్కుల కోసం, పేదల హక్కుల కోసం, దోపిడీకి, భూ ఆక్రమణలను వ్యతిరేకిస్తూ ఆమె పోరాడిన తీరు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె పోరాటం కేవలం భూమి కోసం జరిగిన పోరాటం కాదని పేదవాడి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత కోసం జరిగిన పోరాటమని కొనియాడారు. ఐలమ్మ ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి ప్రతి తరానికి మార్గదర్శకంగా నిలవాలని వారంతా ఆకాంక్షించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI

# దుర్గం చెరువు గ్రామంలో శ్రీ చైతన్య అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం





**మోమిన్‌పేట్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో శ్రీ చైతన్య అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువజన సంఘాల సభ్యులు, గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్, వాడు మెంబర్లు , మాజీ సర్పంచులు, గ్రామ ప్రజలు ఐకమత్యంతో నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. గణేష్ విగ్రహాన్ని ఊరేగింపుగా వెళ్లడం ఆటపాటలతో సందడి చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో "జై బోలో గణేష్ మహారాజ్" అంటూ నినాదాలు చేస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాటలో మొదటి లడ్డూను గడ్డ బిచ్చయ్య రూ.36 వేలకు కైవసం చేసుకున్నారు. రెండో లడ్డూను గడ్డ సాయికుమార్ రూ.9,500కు దక్కించుకున్నారు. గ్రామ ప్రజలకు గణేశునీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నిమజ్జనాన్ని ఎంతో సంతోషంగా విజయవంతం నిర్వహించిన శ్రీ చైతన్య అసోసియేషన్ వారు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# గణేష్ లడ్డు సొంతం చేసుకున్న వడ్డే మమత రాఘువేందర్ దంపతులు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)** ఎన్టీఆర్ నగర్ ఫేస్ వన్ లో నివసిస్తున్న వి బి 8 న్యూస్ డైరెక్టర్ వడ్డే మమత రాఘవేందర్ పుణ్య దంపతులు వారి కాలనీలో శ్రీ విముఖ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి కొలువై ఉండి 11 రోజులు ఘనంగా పూజలు అందుకున్న ఘనపయ్య మండపంలో గల లడ్డును వేలం పాట లో లక్ష పదివేల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కాలనీలో కొలువైన గణపయ్య వద్ద పూజలందుకున్న లడ్డూను సొంతం చేసుకుంటే సుఖ సంతోషాలతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని తమకు నమ్మకం అన్నారు. ప్రజలందరిపై ఆ గణపయ్య ఆశీస్సులు అన్నివేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# వీరవనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన చేవెళ్ళ ఎమ్మెల్యే యాదయ్య...





**శంకరపల్లి సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి )** మున్సిపాలిటీ లో వీరవనిత చాకలి ఐలమ్మ గారి 131వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి వారికి ఘన నివాళులు అర్పించిన చేవెళ్ళ ఎమ్మెల్యే యాదయ్య...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, ధైర్యం, ఆత్మగౌరవం సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రజక సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ , వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోపాలరెడ్డి, మండల మునిసిపల్ అధ్యక్షులు వెంకటరెడ్డి, చంద్రమౌళి, కౌన్సిలర్లు అశోక్ , గణేష్ అఖిల యాదిరెడ్డి, గిరిజా శేకర్ , లలిత మోహన్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు మహమూద్,మొయిన్, నాయకులు బాలకృష్ణ, రఘునందన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి రజక సంఘం సభ్యులు వెంకటేష్,శంకర్,పెంటీరాజ్ , మలేష్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# నూతన వధూవరులకు ముద్దం నర్సింహా యాదవ్ శుభాకాంక్షలు



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లిలోని ఐకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన హాఫిజా కుమార్తె వివాహ వేడుకల్లో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆప్యాయంగా పలకరించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతుల జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, మక్కాల నర్సింగ్ రావు, పోచయ్య, హాఫిజా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కలం.. సేవ.. రక్తదానం!

**20 ఏళ్ల పాత్రికేయ ప్రస్థానంలో 13వ సారి రక్తదానం**

**ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న ఈనాడు రిపోర్టర్ ఆలంపల్లి రాజశేఖర్‌రెడ్డి**





**చేవెళ్ల, సెప్టెంబరు 26 (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యలను తన కలంతో వెలుగులోకి తీసుకురావడమే కాదు.. ఆపదలో ఉన్నవారికి తనవంతు సాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు ఈనాడు రిపోర్టర్ ఆలంపల్లి రాజశేఖర్‌రెడ్డి. పాత్రికేయుడిగా 20 ఏళ్లుగా ప్రజల సమస్యలపై పనిచేస్తున్న ఆయన తాజాగా 13వ సారి రక్తదానం చేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారికి అండగా నిలవొచ్చనే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు రక్తదానానికి ముందుకు వస్తున్నట్లు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, ఒక యూనిట్ రక్తం అవసరమైన సమయంలో ఒకరి ప్రాణాన్ని నిలబెట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకుని అవసరమైనప్పుడు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

కలం ద్వారా.. సేవ ద్వారా.. గత రెండు దశాబ్దాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న రాజశేఖర్‌రెడ్డి ప్రజా సమస్యలు, సామాజిక అంశాలతో పాటు పేదలు, బలహీన వర్గాల సమస్యలను తన కథనాల ద్వారా వెలుగులోకి తీసుకువస్తున్నారు. మరోవైపు సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యం అవుతూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.

రక్తదానం అనంతరం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం చేతుల మీదుగా రాజశేఖర్‌రెడ్డి సర్టిఫికేట్ అందుకున్నారు.

# చిలుకూరులో ఘనంగా వినాయకుడి నిమర్జనం లడ్డూ వేలం

**రూ.99,500లకు లడ్డూ ప్రసాదం దక్కించుకున్న ఆంజనేయులు**

**రూ.60 వేలతో వేలంపాటలో ఊరడి రాజు**



**మొయినాబాద్ : సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు గ్రామంలో శ్రీరామ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ ప్రసాదం వేలంపాట భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లడ్డూ వేలంపాటను నిర్వహించారు. ఈ వేలంపాటలో గ్రామానికి చెందిన భక్తులు, యువకులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వేలంపాటలో లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకునేందుకు పలువురు పోటీ పడ్డారు. చివరకు ఆంజనేయులు రూ.99,500లకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అలాగే మరో లడ్డూ ప్రసాదాన్ని ఊరడి రాజు రూ.60,000లకు వేలంపాటలో దక్కించుకున్నారు. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న భక్తులను శ్రీరామ సేన యూత్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా నిర్వహించే లడ్డూ వేలంపాటకు గ్రామంలో ప్రత్యేక ప్రాధాన్యత ఉందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు స్వచ్ఛందంగా పాల్గొని వేలంపాటను విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. యువత ఆధ్వర్యంలో ఉత్సవాలను క్రమశిక్షణతో నిర్వహించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. వేలంపాట అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీరామ సేన యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సాద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ డి, మల్లేశం**



**బంట్వారం సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులు సాద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ డి, మల్లేశం అన్నారు, బంట్వారం మండల కేంద్రంలోని చేయూత పథకం కింద పెన్షన్లకు సంబంధించి గెజిటెడ్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు, సూపరిడెంట్ గెజిటెడ్ వెరిఫికేషన్ అధికారి ఆహాసనుద్దీన్ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించి వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టారు, ఈ సందర్భంగా సర్పంచ్ డి,మల్లేశం మాట్లాడుతూ,,,, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు, ఈనెల 30 వరకు ఈ అవకాశం ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గీతా పారాయణం ప్రశాంతమైన జీవితానికి దోహదం

**సోమ .రంగయ్య**

**గీత పారాయణంతో.మానసిక ప్రశాంతత స్థైర్యం**



**యాచారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** భగవద్గీత పారాయణం చేయడం వలన మనస్సుకి ప్రశాంతత, ఏకాగ్రత మరియు ఆధ్యాత్మిక జ్ఞానం లభిస్తాయి సోమ .రంగయ్య అన్నారు. యాచారం మండల పరిధిలోని సోమ రంగయ్య , ధర్మపత్ని సోమ. అరుణమ్మ సోమవారి ఆధ్వర్యంలో గీతా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పారాయణం ప్రారంభించే ముందు గణపతిని, గురువులను, గీతా ధ్యాన శ్లోకాలను పఠనం చేయాలన్నారు. భగవద్గీత పారాయణం మనస్సుకు అపారమైన ప్రశాంతతను, మానసిక స్థైర్యాన్ని ఇస్తుంది. జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లు, ఆందోళనలు, అయోమయం నుంచి విముక్తి పొంది, ప్రశాంతమైన జీవనాన్ని సాగించడానికి గీతా పారాయణం ఎంతో దోహదపడుతుందన్నారు. మనం ఒంటరివాళ్లం కాదని, పరమాత్మ ఎప్పుడూ మనతోనే ఉంటాడనే నమ్మకం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సోమ సత్యనారాయణ, సోమ.లక్ష్మి, సోమ.రవి , సోమ. శైలజ , సోమ. నీలవేణి, సోమ. నరేష్, సోమ .సంగీత , కుందరపు అనంతరెడ్డి , కుందారపు లోహిత్ రెడ్డి , మల్ రెడ్డి విష్ణు రెడ్డి , శ్రీపతి యాదిరెడ్డి, ప్రొద్దుటూరు సురేందర్ గుప్త , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తంగడపల్లిలో గణనాథుని నిమజ్జనం

**హోరాహోరీగా లడ్డూ వేలం**

**మొదటి లడ్డూ రూ.1.65 లక్షలు.. రెండోది రూ.1.43 లక్షలు.. మూడోది రూ.1.03 లక్షలు**





**చేవెళ్ల, సెప్టెంబరు 26(ప్రజా జ్యోతి):** తంగడపల్లి గ్రామంలో గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శ్రీశైలం ఆధ్వర్యంలో 11 రోజుల పాటు నిత్య పూజలు అందుకున్న గణనాథుడి లడ్డూలకు నిర్వహించిన వేలం పాట హోరాహోరీగా సాగింది. లడ్డూలను దక్కించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. మొదటి లడ్డూను గజరాజు యూత్‌కు చెందిన గొల్లగూడెం పరమేశ్వరి రెడ్డి రూ.1.65 లక్షలకు దక్కించుకున్నారు. రెండో లడ్డూను ముత్యపు నర్సింలు రూ.1.43 లక్షలకు, మూడో లడ్డూను తెలుగు శివ రూ.1.03 లక్షలకు సొంతం చేసుకున్నారు. గణనాథుడి లడ్డూ దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని విజేతలు తెలిపారు. అనంతరం భక్తి గీతాలు, నృత్యాల మధ్య గణనాథుడి నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కోలాహలం నడుమ గణనాథుని నిమజ్జనం

**తాడిపర్తిలో రూ. 1,56,000 పలికిన గణనాథుని లడ్డు**

**సిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో నిమజ్జనం**



**యాచారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** తాడిపర్తిలో సిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని నిమజ్జనోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుని ప్రసాదమైన లడ్డును ఉత్సవ కమిటీ నిర్వాహకులు వేలం వేశారు. వేలంపాటలో లడ్డూ రూ. 1,56,000 పలికింది. లడ్డును కైవసం చేసుకున్న భక్తున్ని ఉత్సవ కమిటీ నిర్వాహకులు సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా సన్మానించారు. అనంతరం తొమ్మిది రోజులు నిర్విఘ్నంగా పూజలందుకున్న గణనాథుడిని భక్తి నినాదాలు, భజనలు, కీర్తనలతో ఆధ్యాత్మికత కోలాహలం నడుమ అట్టహాసంగా నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు యువకులు భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్‌రోల్‌మెంట్.. స్పీడ్ పెంచండి!

**అర్హులైన పట్టభద్రులంతా నమోదు చేసుకునేలా చూడాలి**

**యూత్ కాంగ్రెస్ నేతలకు జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి సూచన**




**చేవెళ్ల, సెప్టెంబరు 26 (ప్రజా జ్యోతి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి సూచించారు. అర్హులైన పట్టభద్రులంతా ఎన్‌రోల్‌మెంట్ చేసుకునేలా గ్రామాలు, మండలాల వారీగా విస్తృతంగా అవగాహన కల్పించాలని చెప్పారు. చేవెళ్ల అసెంబ్లీ అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎన్‌రోల్‌మెంట్‌పై కార్యాచరణపై చర్చించారు. గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని నాగేందర్‌రెడ్డి సూచించారు. అర్హులైన పట్టభద్రులకు ప్రక్రియపై అవగాహన కల్పించి, నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి రాంరెడ్డి, చేవెళ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాల్గారి కార్తీక్‌రెడ్డి, శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్‌రెడ్డి, నవాబుపేట మండల అధ్యక్షుడు శేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ఎం.డి. జాఫర్, శివకుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఐఆర్-ఎన్జీఆర్ఐ లో ఘనంగా 85వ వ్యవస్థాపక దినోత్సవం

**ఉప్పల్,సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి :**కౌన్సల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) ఆధ్వర్యంలోని భారతదేశంలోని ప్రముఖ భూవైజ్ఞానిక పరిశోధనా సంస్థల లో ఒకటైన సిఎస్ఐఆర్ - నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిటబాట్ (సిఎస్ఐఆర్ ఎన్జిఆర్ ఐ),సిఎస్ ఐఆర్ యొక్క 85వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓపెన్ డేను నిర్వహించింది. శాస్త్రీయ పరిశోధన,సమాజం మధ్య అంతరాన్న తగ్గించడం, శాస్త్రీయ జిజ్ఞాసను పెంపొందించడం, ముఖ్యంగా యువత మెదళ్ళలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు సాధారణ ప్రజలు దాదాపు 5000 మంది హాజరయ్యారు. సందర్శకులు సంస్థ యొక్క అత్యధునిక ప్రయోగశాలలు, వేధశాలలు, పరిశోధన సౌకర్యలను గురించి తెలుసుకోవడానికి, శాస్త్రవేత్తలతో సంభాషించడానికి, పరస్పర సంవాదాత్మక్ర ప్రదర్శిత వస్తువులు, పనిచేసి నమూనాలు,పత్యక్ష పదర్శనల ద్వారా భూవిజ్ఞాన అద్భుత ప్రపంచాన్ని దర్శించడానికి ఈ కార్యక్రమం ప్రత్యేకమైన అవకాశాన్ని కలిగించింది.టెక్టోనిక్ జియోడెసి, భూకంప అధ్యయనాలు, థర్మల్ జియోఫిజిక్స్, రాక్ మెకానిక్స్, పాలియోమాగ్నటిజం, జియోమాగ్నటిజం, ప్లానెటరీ సై న్సెస్, భూకంపం సునామీ పమాదాలు, భూగర్భ జల అనర్దేషణ, జియోకెమిస్ట్రీ మాగ్నటోటెల్లూరిక్స్, జియోక్రోనాలజీ, ఐసోటోప్ అధ్యయనాలతో సహా విస్తృత శ్రేణి జియోసైంటిఫిక్ విభాగాలలో సిఎస్ఐఆర్-ఎన్టిఆర్ ఐ పరిశోధనను దాదాపు 20 విషయపరమైన పదర్శనలు స్టాల్లు ప్రదర్శించాయి.

భూకంపాలు ఎలా నమోదు చేయబడతాయో విశ్లేషించబడతాయో భూగర్భ జల వనరులు ఎలా మ్యాప్ చేయబడి పర్యవేక్షించ బడతాయో, ఖనిజ ఇతర సహజ వనరులు ఎలా అన్వషించ బడతాయో శాస్త్రవేత్తలు పదర్శించారు. భూమి






యొక్క సహజ విద్యదయస్కాంత క్షేత్రాలలో వైవిధ్యలు ఉపరితలం కింద విద్యుత్ వాహక ఆకృతులను గుర్తించడం లో శాస్త్రవేత్తలకు ఎలా సహాయ పడతాయో మాగ్నటోటెల్లూరిక్ పద్ధతుల ప్రత్యక్ష 3డి విజువలైజేషన్ పదర్శించింది.ప్రధానఆకర్షణలలో,

మొబైల్ ఫోన్ భాగాలను తయారు చేయడం లో ఉపయోగించే వివిధ రాళ్ళు,ఖనిజాలను వివరించే పదర్శన ఒకటి, ఇది రోజువారీ జీవితంలో భూమి యొక్క సహజ వనరులప్రాముఖ్యతను ప్రముఖంగా చెపుతుంది.నేపాల్ ఇటీవల సంభవించిన విపత్కర వరదలను వివరించే ఒక పనిచేసే నమూనా వినాశకరమైన వరద సంఘటనలను వేరేపించడం లో హిమానీనదాల పతనం,ఇంకా మంచు రాతి ద్రవ్యరాశుల కదలిక యొక్క సంభావ్య పాత్రను వివరించింది. పర్వత ప్రాంతాల లో సహజ విపత్తుల వెనుక ఉన్న సంక్లిష్ట పక్రియలను అర్థం చేసుకోవడానికి ఈ పదర్శన సందర్శకులకు సహాయ పడింది.మరో ఆకర్షణ ఏమిటంటే భూకంప రికార్డింగ్,వినగల హెచ్చరిక లను పదర్శించే ఆండ్రాయిడ్ మొబైల్ అప్లికేషన్ యొక్క నమూనా,ఇది భూకంప పర్యవేక్షణ,ప్రజల అవగాహన కోసం మొబైల్ సాంకేతిక పరిజ్ఞానం యొక్క సామర్థ్యన్ని పదర్శిస్తుంది.

అంటార్కటికాలో అద్భుతం అనే పేరుతో ఒక ఆకర్షణీయమైన వీడియో పదర్శన అంటార్కటికాకు వైజ్ఞానిక యాత్రల సవాళ్లను సందర్శకుల కు చూపించింది. భూవిజ్ఞాన శాస్త్ర పరిశోధన యొక్క సామాజిక ఔచిత్యన్న, ముఖ్యంగా పకృతి వైపరీత్యాల అంచనా, భూగర్భ జల నిర్వహణ, నిర్వహణీయ వనరుల అనర్దేషణలో విషయంలో వివరించారు.విద్యర్థుల కోసం ఇంటరాక్టివ్ సైన్స్ క్విజ్ నిర్వహించబడింది. విద్యర్థుల ఉత్సహపూరిత భాగస్వమ్యం భూ విజ్ఞాన శాస్త్రాలు, శాస్త్రీయ పరి శోధన,ఆవిష్కరణల పట్ల వారి ఉత్సకత,పెరుగుతున్న ఆసక్తిని పతిబింబిస్తుంది.సిఎస్ఐఆర్-


ఎన్జిఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ కుమార్ ఓపెన్ డే కార్య కలాపా లలో ఆసక్తి చూపారు.ఆయన అనేక ఎగ్జిబిషన్ స్టాల్లను సంద ర్శించారు.ఆయన సంభాషణలు విజ్ఞానశాస్త్ర ప్రచారం పరిశోధకుల తదుపరి తరాన్ని ప్రేరేపించడం పట్ల సంస్థ యొక్క నిబద్ధతను చాటాయి.ఈ కార్యక్రమాన్ని శాస్త్రవేత్త జి ఫౌండేషన్ డే కమిటీ చైర్మన్ డాక్టర్ బి.పి.కే పాత్రో,సిఎస్ఐఆర్-ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తలు, పరిశోధకులు

విద్యర్థులు సిబ్బంది చురుకైన భాగస్వామ్యంతో సమన్వయం చేశారు.

# ఫామ్ హౌస్ ఫైల్స్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ మధ్య ఫామ్‌హౌస్‌లు, అక్రమాస్తుల రగడ తీవ్ర స్థాయికి చేరింది. తెలంగాణ ఉద్యమానికి ముందు సాధారణ మధ్యతరగతి జీవితాలు గడిపిన బిఆర్ఎస్ ముఖ్య నేతలు, పదేళ్ల అధికారంలో విపరీతంగా ఆస్తులు కూడబెట్టారంటూ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఫామ్‌హౌస్ ఫైల్స్ పేరిట క్షేత్రస్థాయి యాత్రలు చేపట్టారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న జాన్వాడ, అజీజ్ నగర్, శంషాబాద్ ప్రాంతాల్లోని ఫామ్‌హౌస్‌ల వద్దకు వెళ్లి మీడియా ముందు బిఆర్ఎస్ నేతల ఆస్తుల వివరాలను ఎండగట్టడం రాజకీయంగా పెద్ద దుమారమే రేపుతోంది.ఈ యాత్రల ప్రధాన ఉద్దేశం ప్రజల్లో ఒక బలమైన రాజకీయ విధానాన్ని బదిలీ చేయడమే. ఉద్యమ సమయంలో మామూలు చెప్పులతో తిరిగిన నాయకులు అధికారంలోకి వచ్చాక వేల కోట్ల ఆస్తులు, విలాసవంతమైన విల్లాలు ఎలా సంపాదించారనే అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం కాంగ్రెస్ వ్యూహం. ముఖ్యంగా ఎలక్షన్ అఫిడవిట్లలో వారు చూపించిన ఆస్తులకు, బయట కనిపిస్తున్న విలాసవంతమైన జీవితాలకు పొంతన లేదంటూ కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇది సాధారణ పౌరుల్లో సహజంగానే పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తోంది.

ఇక్కడే ఒక పెద్ద ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా.. కేవలం మీడియా పర్యటనలకే పరిమితం కావడం వెనుక అంతరార్థం ఏమిటి? ఇవన్నీ అక్రమాస్తులే అని ప్రభుత్వం గట్టిగా నమ్మినప్పుడు, ఆ వివరాలన్నింటినీ అధికారికంగా బయటపెట్టి, ఏ సంవత్సరంలో కొనుగోలు చేశారు, నిధుల మూలాలు ఏంటి అనే దానిపై సమగ్రమైన విచారణ ఎందుకు జరిపించడం లేదు? ఒక ప్రత్యేక విచారణ కమిటీని లేదా సీఐడీ , విజిలెన్స్ విచారణను ఆదేశిస్తే నిజానిజాలు స్పష్టంగా బయటకు వస్తాయి కదా అనేది ప్రధాన సందేహం. శాసనసభ రికార్డులు, భూ రిజిస్ట్రేషన్ వివరాలు, ల్యాండ్ సీలింగ్, జీవో 111 నిబంధనల ఉల్లంఘనలు వంటి సాంకేతిక ఆధారాలన్నీ ప్రభుత్వ పరిధిలోనే ఉంటాయి. విచారణ చేపడితే అక్రమాలు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకునే లేదా ఆస్తులను జప్తు



చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. కానీ, ఆ దిశగా లీగల్ ప్రాసెస్ ప్రారంభించకుండా కేవలం నాయకులు గేట్ల ముందుకు వెళ్లి ప్రెస్ మీట్లు పెట్టడం వల్ల ఇది చట్టపరమైన పోరాటం కంటే రాజకీయ ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది.మరోవైపు బిఆర్ఎస్ నేతలు ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నారు. తమ ఆస్తుల వివరాలన్నీ క్రమం తప్పకుండా ఆదాయపన్ను శాఖ కు, ఎన్నికల కమిషన్‌కు అఫిడవిట్ల రూపంలో సమర్పించామని, అన్నీ పారదర్శకమైనవని వాదిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీల అమలు నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ ఫామ్‌హౌస్ డ్రామాలు ఆడుతోందని, ధైర్యముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బిఆర్ఎస్ సవాల్ విసురుతోంది. న్యాయపరంగా అక్రమాస్తులను నిరూపించడం సుదీర్ఘమైన ప్రక్రియ. కేవలం ఫామ్‌హౌస్ ఉంది అనగానే అది అక్రమాస్తి అయిపోదు. నిధుల మళ్లింపు లేదా ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగినట్లు నిరూపించాల్సి ఉంటుంది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం చట్టపరమైన సంక్లిష్టతల కంటే, ప్రజా కోర్టులో బిఆర్ఎస్ నేతల నైతికతను దెబ్బతీయడానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఏది ఏమైనా, ఆరోపణలు మీడియాకు పరిమితం కాకుండా అధికారిక విచారణల స్థాయికి వెళ్తేనే ఈ ఫామ్‌హౌస్ లొల్లి కి ఒక ముగింపు దొరుకుతుందని తెలంగాణ ప్రజల భావన.

# ఖైరతాబాద్ చుట్టూ రాజకీయాలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలకు ఇప్పుడు ఖైరతాబాద్ నియోజకవర్గం కేంద్ర బిందువుగా మారింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వేటు పడడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. ఇది అధికార కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకంగా మారింది. జీహెచ్ఎంసీ పరిధిలో పట్టు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీకి ఇది సరికొత్త రాజకీయ అవకాశాన్ని ఇస్తోంది.2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే ఫిరాయింపుల చట్టం వల్ల ఆయన తన ఎమ్మెల్యే పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఇప్పుడు ఈ నియోజకవర్గంలో జరగబోయే ఉపఎన్నిక కేవలం ఒక స్థానానికి పరిమితం కాలేదు. గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో పార్టీ సంస్థాగత బలాన్ని పెంచుకోవడానికి, అలాగే బీఆర్ఎస్ బలమైన పునాదులను దెబ్బతీయడానికి కాంగ్రెస్‌కు ఇది పెద్ద అవకాశంగా చెప్పవచ్చు.ఖైరతాబాద్ ఉపఎన్నికలో దానం నాగేందర్ మరోసారి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు.




ఒకవేళ ఆయన గెలిస్తే, కేబినెట్ విస్తరణలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయన్న చర్చ జోరుగా సాగుతోంది. ఇది కాంగ్రెస్ పార్టీకి రెండు ప్రయోజనాలను కల్పించే అవకాశం ఉంది. ఒకటి.. హైదరాబాద్ నగరానికి రాష్ట్ర మంత్రివర్గంలో బలమైన ప్రాతినిధ్యం లభిస్తుంది. రెండు.. మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించినట్లవుతుంది. ప్రస్తుతం కేబినెట్లో ఈ సామాజిక వర్గానికి మంత్రి పదవి లేదు. కొండా సురేఖ తొలగింపు తర్వాత తలెత్తిన రాజకీయ శూన్యతను పూడ్చడానికి ఈ పరిణామం ఉపయోగపడవచ్చు.మరోవైపు ఈ ఉపఎన్నిక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి పెద్ద పరీక్షగా నిలవనుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నగరంలో ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదు. ఆ తర్వాత జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్,, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందింది. అయినా.. హైదరాబాద్ రాజకీయాలపై పట్టు సాధించాల్సిన అవసరం సీఎం రేవంత్ రెడ్డికి ఉంది.మరోవైపు.. గతంలో బీఆర్ఎస్‌తో ఎన్నికల అవగాహన కలిగి ఉన్న మజ్లిస్ పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలు అంశాల్లో సమర్థిస్తోంది. ఈ మారుతున్న రాజకీయ సమీకరణాల మధ్య.. ఖైరతాబాద్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఎలాంటి వ్యూహాలు రచిస్తుంది.. అనేది వేచి చూడాలి. ఏది ఏమైనప్పటికీ.. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పులకు నాంది పలకడం ఖాయం.

# ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**కేశంపేట సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి (ప్రతినిధి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కేశంపేట మండల పరిధిలోని నిడద వెల్లి గ్రామంలో విగ్రహ ఆవిష్కరణ కార్య క్రమం రజక సగం ఆధ్వర్యంలో నిర్వ హిచారు ఈ కార్యక్రమాని కి మాజీ వీ.ా. ాా ఎలగ మౌని అంజయ్య యాదవ్ హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అంజయ్య యాదవ్ మాట్లాడుతూ భూమికోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ అని అన్నారు తెలంగాణ సమాజానికి ఐలమ్మ ఆదర్శమని ఆయన కొనియాడారు ఐలమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగ్గ అనిల్ కుమార్ తో పాటు మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగరావు తెరాస సీనియర్ రామ్ బాల్ నయాక్ మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్ జగదీశ్వర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి మాజీ ఎంపీపీ సజ్జన విశ్వనాథం గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ సురేందర్ తో పాటు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**కేశంపేట సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి (ప్రతినిధి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కేశంపేట మండల పరిధిలోని నిడద వెల్లి గ్రామంలో విగ్రహ ఆవిష్కరణ కార్య క్రమం రజక సగం ఆధ్వర్యంలో నిర్వ హిచారు ఈ కార్యక్రమాని కి మాజీ వీ.ా. ాా ఎలగ మౌని అంజయ్య యాదవ్ హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు



అంజయ్య యాదవ్ మాట్లాడుతూ భూమికోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ అని అన్నారు తెలంగాణ సమాజానికి ఐలమ్మ ఆదర్శమని ఆయన కొనియాడారు ఐలమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగ్గ అనిల్ కుమార్ తో పాటు మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగరావు తెరాస సీనియర్ రామ్ బాల్ నయాక్ మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్ జగదీశ్వర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి మాజీ ఎంపీపీ సజ్జన విశ్వనాథం గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ సురేందర్ తో పాటు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వెట్టి చాకిరీ, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా వీరనారి ఐలమ్మపోరాటం

### మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని

**హుజురాబాద్ :** తెలంగాణ మహిళా స్ఫూర్తిదాయిని, పేదల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నిమ్మటూరి సాయికృష్ణ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ వద్దగల ఐలమ్మ విగ్రహం వద్ద శనివారం వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక అసమానతలు, పెత్తందారీ దోపిడీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి అని కొనియాడారు. భూమి, కూలి, ఆత్మగౌరవం కోసం అణగారిన వర్గాల ప్రజలను చైతన్యపరిచిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శమన్నారు. అప్పటి సామాజిక పరిస్థితుల్లో మహిళగా అనేక అడ్డంకులను ఎదుర్కొంటూనే అన్యాయానికి తలొగ్గకుండా పోరాటం చేయడం ఆమె ధైర్యసాహసాలకు నిదర్శనమన్నారు. ప్రజలపై పెత్తందారుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఐలమ్మ నిలబడటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ప్రజల్లో చైతన్యం పెరగడానికి దోహదపడిందన్నారు. తనకు ఎదురైన అన్యాయాన్ని వ్యక్తిగత సమస్యగా కాకుండా సామాన్య ప్రజల హక్కుల సమస్యగా భావించి పోరాడిన ఆమె జీవితం సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందన్నారు. మహిళలు కూడా సమాజంలో అన్యాయాన్ని ప్రశ్నించగలరని, హక్కుల కోసం పోరాడగలరని ఐలమ్మ తన జీవితంతో చాటిచెప్పారని పేర్కొన్నారు.ఐలమ్మ ఆశయాలను నేటి తరానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ సామాజిక సమానత్వం, మహిళల ఆత్మగౌరవం, పేదల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. కిషన్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, రాజపల్లి సర్పంచ్ కట్టుకూరి మల్లారెడ్డి, కౌన్సిలర్లు భారతి, పుణ్యలత, సొల్లు సునీత, మొగిలి, సమ్మయ్య, బండ సింధుజ, బండ నరేష్, శ్రీనివాస్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, రజక సంఘం నాయకుడు కొలిపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు వేముల పుష్పలత, రామారపు రాధ, భూలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కోయల్కర్ బాలాజీ, ఉప్పు శ్రీనివాస్, సుంకరి రాజమౌళి మున్సిపల్ జవాన్ ప్రతాపరాజు, కొలిపాక రమేష్, రామారావు లక్ష్మణ్‌తో పాటు రజక సంఘం నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక:**

**సీపీ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని:** తెలంగాణ వీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్, అధికారులు, సిబ్బందితో కలిసి కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పెత్తందార్ల దురాగతాలకు, నాటి నిరంకుశ రజాకార్ల,